జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 121 విశాఖపట్నం ఆదివారం 24 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

# సెంచురీ ప్లై వుడ్ పరిశ్రమ యూనిట్‌ను ప్రారంభించిన జగన్



బద్వేలు: శనివారం నుంచి మూడు రోజుల పాటు సీఎం జగన్ కడప జిల్లాలో పర్యటించనున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా బద్వేలు నియోజక వర్గం గోపవరంలో సెంచురీ ప్లై వుడ్ పరిశ్రమ యూనిట్‌ను సీఎం జగన్ తమ చేతుల మీదుగా ప్రారంభించారు. గోపవరంలో సెంచురీ ప్లై పరిశ్రమలోని ఎండీఎఫ్, హెచ్‌పీఎల్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థ ఉద్యోగులతో ఇంటరాక్షన్ అయ్యారు. కడప జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. బద్వేల్ నియోజక వర్గం గోపవరం దగ్గర 490 ఎకరాల్లో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసింది. పారిశ్రామిక పార్క్‌లో యాంకర్ యూనిట్‌గా సెంచురీ ప్యానల్స్ ఇండిస్ట్రీ ఏర్పాటు జరిగింది. వంద ఎకరాల్లో 1,000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేశారు. 2,266 మందికి ప్రత్యక్ష ఉపాధి, మరిన్ని వేల మందికి పరోక్ష ఉపాధి లభించనుంది. సరిగ్గా రెండేళ్ళ కిందట సెంచురీ ప్యానల్స్ పరిశ్రమను డిసెంబర్ 23, 2021న భూమి పూజ చేశారు. ఇవాళ సెంచురీ పరిశ్రమ యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించడం గమనార్హం. అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి కడపకు సీఎం జగన్ చేరుకోనున్నారు. కడప రిమ్స్ వద్ద డాక్టర్ వైఎస్సార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ వైఎస్సార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, డాక్టర్ వైఎస్సార్ క్యాన్సర్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభించనున్నారు. అక్కడి నుంచి వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంకు సీఎం జగన్ చేరుకోనున్నారు. స్టేడియంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లను ప్రారంభించనున్నారు. అనంతరం ఆధునికీకరించిన కలెక్టరేట్ భవనం, అంబేద్కర్ సర్కిల్, వై జంక్షన్, కోటిరెడ్డి సర్కిల్, సెవెన్ రోడ్స్ సర్కిల్ ప్రారంభించనున్నారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. రాత్రికి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఎస్టేట్‌లో బస చేయనున్నారు.

# భారతరత్న ఇచ్చి పీవీని గౌరవించాలి..

## కేంద్రానికి కేటీఆర్ వినతి..



హైదరాబాద్: అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత ధివంగత నేత, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. పివి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పివి ఘాట్ దగ్గర పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీకి దేశ అత్యున్న పౌరపురస్కారం భారతరత్న ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌కు పీవీ ఎంతో సేవ చేశారని.. అయితే ఆ పార్టీ పీవీకి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఢిల్లీలో పీవీ ఘాట్‌ను నిర్మించాలని కోరారు. పీవీ విషయంలో కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు చేసిన డిమాండ్‌ను ఇప్పుడు కూడా అడుగుతున్నామని వ్యాఖ్యానించారు. పీవీ నరసింహా రావు ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగువాడైన పీవీ నరసింహారావు దేశ 9వ ప్రధానిగా 1991 నుంచి 1996 వరకు సేవలందించారు. ఆయన ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక రంగంలో పలు సంస్కరణలు చేపట్టారు. 2004 డిసెంబరు 23న ఢిల్లీలో పీవీ నరసింహారావు కన్నుమూశారు.

కేటీఆర్ ట్వీట్..

కాగా గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాధించిన పురోగతిపై కేటీఆర్ ఆదివారంనాడు స్వేద పత్రం సమర్పించనున్నారు. ముందుగా శనివారం ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఇవ్వాలని భావించినా.. దీన్ని ఆదివారంనాటికి వాయిదావేశారు. ఆదివారం ఉదయం 11 గం.లకు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ స్వేదపత్రం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ సర్కారు సమర్పిస్తున్న శ్వేతపత్రాలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ ఈ స్వేద పత్రాన్ని రిలీజ్ చేయనుంది.

# ఎన్నికల సన్నద్ధతపై రెండో రోజు ఈసీ సమీక్ష




విజయవాడ: విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో రెండో రోజు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై ఈసీ సమీక్ష నిర్వహిస్తోంది. తొలి రోజు శుక్రవారం 18 జిల్లాలపై సమీక్ష పూర్తికాగా.. ఇవాళ మరో 8 జిల్లాలపై ఈసీ బృందం సమీక్షిస్తోంది. రాష్ట్ర ఎన్నికల అధికారులు, ఎస్పీలు, కలెక్టర్లతో బందం చర్చలు జరుపుతోంది. శనివారం మధ్యాహ్నం సీఎస్, డీజీపీ, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఈసీ బందం ప్రత్యేకంగా భేటీ కానుంది.

# వైసీపీలో మార్పులు దేనికి సంకేతం?



అమరావతి: తెలంగాణలో ముగిసింది.. ఏపీలో ఎన్నికల హడావుడి మొదలైంది. మరి కొన్ని రోజుల్లో ఏపీ అసెంబ్లీకి ఎలక్షన్స్ జరగనుండటంతో అక్కడి అధికార పార్టీ సిట్టింగ్ స్థానాల్లో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టింది. ఆల్రెడీ ఫస్ట్ లిస్ట్ వచ్చేయడంతో ఇప్పుడు సెకండ్ లిస్టుమీద హైటెన్షన్ ఏర్పడింది. అసలు ఈ మార్పు దేనికి సంకేతం? ఇప్పుడిదే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2019 ఎన్నికల్లో 151 స్థానాల్లో విజయదుందుభి మోగించిన వైసీపీ.. ఈసారి వైనాట్ 175 అంటోంది. ఆ దిశగా కసరత్తులు చేస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్ చాలా చోట్ల సిట్టింగులకు నో టిక్కెట్ అంటూ.. కరాఖండీగా చెప్పేస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలకు టిక్కెట్ ఇచ్చేది లేదని ఫస్ట్ లిస్టులో తేల్చేసిన వైసీపీ హైకమాండ్.. 11చోట్ల ఇంచార్జ్‌లను కూడా మార్చేసి అక్కడా మార్పు కన్ఫామ్ అనే సంకేతాలిచ్చింది. ఇప్పటికే భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలను పిలిపించి మాట్లాడిన సీఎం జగన్ సెకండ్ లిస్ట్ పై వర్క్‌చేస్తున్నట్టు తెలుస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో.. 34 స్థానాలకు గాను 2019లో 28స్థానాలు గెలిచింది వైసీపీ. ఈసారి కూడా ఈ రెండు జిల్లాల్ని కీలకంగా భావిస్తున్న జగన్.. ఆరుగురు సిట్టింగులకు నో టిక్కెట్ అని చెప్పేశారు. పోలవరం,చింతలపూడి, గన్నవరం, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, రామచంద్రాపురం స్థానాల్లో సిట్టింగుల ప్లేసులో కొత్తవారికి ఛాన్సిస్తోంది. రాయలసీమలో పెనుగొండ, కళ్యాణదుర్గం, కర్నూల్, కడప, మైదుకూరు, రైల్వే కోడూరు స్థానాల్లోనూ సిట్టింగుల మార్పు ఖాయమైపోయింది.

# మళ్లీ పెరుగుతున్న కోవిడ్ కేసులు : నలుగురు మృతి



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 752 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఇక శుక్రవారం ఒక్కరోజే కరోనా వల్ల నలుగురు మృతి చెందారు. నిన్నటి కంటే ఈరోజుకి 423 యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రాలలోనే యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళలో 266, కర్ణాటకలో 66 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో శనివారానికి ప్రస్తుతం దేశంలో 3,420 యాక్టివ్ కేసులున్నాయని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. కాగా భారత్‌లో జెఎన్.1 సబ్ వేరియంట్ వ్యాప్తి పెరుగుతుండడంతో ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోవాలో ఇప్పటివరకు 21 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో కరోనా కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 2,872 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గడచిన 24 గంటల్లో 565 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది.

# హిజాబ్‌పై నిషేధాన్ని తొలగిస్తాం: సీఎం




బెంగళూరు, : రాష్ట్రంలో అమలులో ఉన్న హిజాబ్‌పై నిషేధాన్ని తొలగిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. చామరాజనగర్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో హిజాబ్ నిషేధాన్ని తొలగించే విషయమై అధికారులకు సూచించానని, త్వరలోనే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనేది బోగస్ అన్నారు. దుస్తులు, కులమతాల ఆధారంగా సమాజంలో ప్రజలను విభజించే ప్రక్రియను బీజేపీ అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అందరికీ గ్యారెంటీలు అందిస్తోం దన్నారు. బీజేపీ వారు గృహలక్ష్మి, గృహజ్యోతి, శక్తి గ్యారెంటీ, పది కిలోల బియ్యం పొందడం లేదా అని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు.. ఛైర్మన్‌గా చిదంబరం



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ 2024లో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కీలకమైన మేనిఫెస్టో రూపకల్పనకు పార్టీ ఓ కమిటీ వేసింది. 16 మందితో కూడిన ఈ కమిటీ ఛైర్మన్‌గా సీనియర్ లీడర్ పి.చిదంబరాన్నినియమించింది. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా ఛత్తీస్ గఢ్ కాంగ్రెస్ కీలక నేత టీఎస్ సింగ్ డియోని నియమించారు. సభ్యుల ప్యానెల్ లో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉన్నారు. సీడబ్ల్యూసీ మీటింగ్ జరిగిన ఒక రోజు తరువాత ఈ లిస్టుని పార్టీ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఢీ కొట్టడమే ధ్యేయంగా మేనిఫెస్టో రూపకల్పన చేయాలని చూస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు పూర్తయ్యాక లోక్ సభ ఎన్నికలప్రచారవ్యూహాన్నినిర్ణయించుకుని..పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



## నర్సరీ నిర్వహణ తీరు అద్భుతం...

### జాండ్రపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్



వేటపాలెం, డిసెంబర్ 23, ప్రజాపాలన : అత్యంత క్లిష్టతరమైన లక్ష మొక్కల నర్సరీ ని అత్య ద్భుతంగా నిర్వహిస్తున్న ఘనత ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి చంద్రారెడ్డికే దక్కుతుందని, నర్సరీ నిర్వహణ తీరు ప్రశంసనీయమని, జాండ్రపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ టి.ప్రభాకర్ అన్నా రు.వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయతీ లోని, లక్ష్మీపురంలో గుంటూరు జీవవైవిధ్య మండలి సౌజన్యంతో, ప్రొటెక్ట్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీఆవరణలో, రైతు దినోత్సవ సందర్భంగా జరిగిన, మొక్కల పంపిణీ కార్యక్రమానికి, బ్యాంకు మేనేజర్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత నర్సరీని, నిర్వహణ తీరును పరిశీలించి, నర్సరీ నిర్వాహకులు, ప్రొటెక్ట్ ఎన్జీవో సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డిని అభినందించారు.తొలుత మొక్క నాటి,అనంతరం మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ, చెట్లను, పశువులను ఆధారం చేసుకుని వ్యవ సాయం చేస్తూ, భూసారాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.నాబార్డ్ ద్వారా శిక్షణ పొందిన, 30మంది మహిళలకు పండ్ల మొక్కలు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి, నర్సరీ వాచ్ అండ్ వార్డ్ నాగూరా, ప్రసన్న, ప్రిపేర్ కోఆర్డినేటర్ ఎం. రవి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహనతో ప్రమాదాలు నివారించవచ్చు: కారంచేడు ఎస్సై శ్రీనివాసరావు



కారంచేడు (పర్చూరు), డిసెంబర్ 23, ప్రజాపాలన : రోడ్డు భద్రత నియమాల పై అవగాహన తో, రోడ్డు నిబంధనలు పాటించి, వాహనాలు నడపడంద్వారా ప్రమాదాలు నివారించవచ్చని, కారంచేడు ఎస్సై శ్రీనివాసరావు అన్నారు. చీరాల–పర్చూరు రహదారిలో వాహన చోదకులకు, ఎస్ఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు "నో యాక్సిడెంట్స్ డే" ను, జిల్లా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. నో యాక్సిడెంట్స్ డే లో భాగంగా, జిల్లాలో ఉన్న 69యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో, జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహిస్తూ, పరిమితికి మించి ప్రయాణికులతో వెళు తున్న వాహనదారులకు, ఓవర్ లోడ్ తో ప్రయాణిం చడం వలన కలిగే అనర్థాల గురించి, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ప్రయాణం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, మైనర్లు వాహనాల ను నడిపితే జరిగే పరిణామాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు.

## రమేష్ సామాజిక సేవా దృక్పథం ప్రశంసనీయం:చీరాల డిఎస్పీ ప్రసాదరావు

చీరాల, డిసెంబర్ 23,ప్రజాపాలన : రమేష్ డయాగ్నస్టిక్స్ అధినేత రమేష్ సేవా దృక్పథం ప్రశంసనీయమని, గతంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల లో,అందించిన సేవలు చీరాల ప్రజలు ఎవరూ మరువలేరని, చీరాల డిఎస్పీ ప్రసాదరావు అభినందించారు.చీరాల గడియారస్థంభం సెంటర్‌లోని రమేష్ డయాగ్నస్టిక్స్ నందు, నూతనసంవత్సర క్యాలెండర్



ఆవిష్కరణ, సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి గా చీరాల డిఎస్పీ ప్రసాద్ రావు పాల్గొని, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తదుపరి ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో, డాక్టర్ నోవా, డాక్టర్ నోవా రమా ఏంజెల్ లు సెమీ క్రిస్మస్ ప్రార్ధన నిర్వహించి, చీరాల డిఎస్పీ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. కుల మతాలకు అతీతంగా, హిందూ, క్రిస్టియన్, ముస్లిం క్యాలెండర్ ను ఆవిష్కరించడం, గతంలో కూడా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో, రమేష్ ముందుకు వచ్చి, అనేక సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, రక్త పరీక్ష కేంద్రాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రమేష్ ల్యాబ్ సిబ్బంది, ఆనంద్, సుమ లత, సౌందర్య, సూర్య, షాజహాన్, జివిఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాధన, ల్యాబ్ మేనేజర్ బోసు పాల్గొన్నారు.

## అమ్మవారికి టిడిపి యువనేత అమర్నాథ్ ప్రత్యేక పూజలు



చీరాల, డిసెంబర్ 23,ప్రజాపాలన : చీరాల – పేరాల ముత్యాలపేట నందు, శ్రీ మహాలక్ష్మమ్మ కమిటీ 41 వ వార్షికోత్సవ ఆహ్వానం మేరకు, మహాలక్ష్మమ్మ అమ్మవారిని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ ఎం.ఎం.కొండయ్య తనయుడు, తెలుగుదేశం పార్టీ యువనేత మద్దులూరి గౌరీ అమర్నాథ్, జనసేన పార్టీ నేత రావూరి బాలాజీతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కమిటీ నిర్వాహకు లు కందుల విజయ్‌కుమార్, వెలగం శ్రీనివాసరావు(వాసు), పులిమి సత్యనారాయణ, చేబ్రోలు కృష్ణ, చేబ్రోలు నారాయణమూర్తి, ప్రముఖ న్యాయవాది జి.రమేష్ బాబు తదితరులు మర్యాద పూర్వకంగా స్వాగతించి, కమిటీ తరుపున చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌతరపు జనార్ధనరావు, అడ్డగడ రామయ్య, జ్యోతిమైరామ్, పావులూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు 11వ రోజు వంటా వార్పు కార్యక్రమం



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 23 మండల కేంద్రమైన స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన దీక్ష 12వ రోజుకి చేరుకుంది. ఒకపక్క ఆర్థిక ఇబ్బందులు మరొక పక్క ప్రభుత్వ వేధింపులతో ఇబ్బందులు పడుతున్నటువంటి అంగన్వాడీలకు గోకవరం టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు,ఎస్సి సెల్ రాష్ట్ర సెక్రెటరీ గునిపే భరత్, టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్ అంగన్వాడీ పరామర్శించి వారికి వంటావార్పుకు సంబంధించిన నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ.పేదరి సమానులైన అంగన్వాడీలు ప్రభుత్వ వేధింపులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అధికంగా అంగన్వాడీలో పని చేస్తున్నారని, అటువంటి వారికి గోకవరం మండల నాయకుల తరపున ఆర్థిక సాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బోస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఆచంట రాజు, కొంగరపు రాజు, బూత్ ఇన్చార్జ్ చీకట్ల రాజు, రాపాక వీరబాబు, ఇజ్జిన బుజ్జి, జక్కల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 23: మండలములోని తంటికొండ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.. కొండ పై భాగం నుంచి మెట్లు వరకు భక్తులు క్యూ లైన్ పాటించారు. సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారందరికీ రంగంపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మంగిన వెంకట్రావు వెంకటలక్ష్మి దంపతులు అత్యంత అద్భుతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి పూజా కార్యక్రమంలో ఉ న్న భక్తులు అందరికి ప్రత్యేక అన్న సమారాధన నిర్వహించిన మంగిన వెంకట్రావు వెంకటలక్ష్మి దంపతులకు ప్రత్యేక భక్తులు అభినందనలు తెలిపారు.

## 10వ రోజు పోలవరం నిర్వాసితుల దీక్షలు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 23 గోకవరం గ్రామంలో గంగాలమ్మ గుడి సమీపన పోలవరం చేపట్టిన దీక్ష 10వ రోజు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు సర్వం త్యాగం చేసిన ప్రజల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని, వారికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఏజెన్సీ గిరిజన సంఘం అధ్యక్షులు కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ రైతు కూలి సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వి జోగారావు గిరిజన సంగం నాయకులు వేట్ల శ్రీరాములు అన్నారు.మహిళా మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కుంజం సత్యనారాయణమ్మ అలాగే ఆదివాసి నాయకులు రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ కార్యదర్శి కారం రామన్న దొర పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అయోధ్య దివ్య అక్షంతలు పంపిణీ



కంచికచర్ల డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధిఅయో ధ్య రామ మందిరం నుండి పవిత్రమైన దివ్య అక్షంత లు ఇటీవల కంచికచర్ల పట్టణానికి చేరిన అనంతరం శు క్రవారం మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి ది వ్యఅక్షంతలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ముందుగా ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు రామ నామం జపిస్తూ పాటలు ఆలకించారు. పవిత్ర అక్షం తల స్పర్శ కార్యక్రమం కోసం మహిళలు తమ ఇంటి నుంచి తీసుకువచ్చిన బియ్యం పసుపు కలిపి అయో ధ్య నుంచి వచ్చిన అక్షంతలతో పాటు వీటిని చేర్చి అ మ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం వీరులపాడు గ్రామ కమిటీ నిర్వా హకులకు రామభక్త బృందం చేతుల మీదుగా అక్షిం తలను అందజేశారు. వీరులపాడు లోని ప్రతి గ్రామం లో ఉన్న ప్రతి హిందువు ఇంటికి ఈ అక్షంతలను చేర వేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.శ్రీరామ నామం తో ప్రధాన వీధులలో స్వామివారి నామాన్ని ఉచ్చరి స్తూ, భజన పాటలతో ప్రధాన వీధుల గుండా ఊరే గిం చారు. ఈ సందర్భంగా రామభక్త బృందం సభ్యులు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర ని ర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అ యోధ్య నుండి తీసుకువచ్చిన పూజిత అక్షింతలు ప్ర తి ఇంటి గడపగడపకు ప్రతి హిందూ ఇంటికి చేరవే స్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో జరుగబో యే రాముని ప్రాణ ప్రతిష్ఠ రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని సూచించారు. ఆదివారం కంచిక చర్ల ప్రాంతంలో అయోధ్య రామ మందిరం నుండి వ చ్చిన పవిత్రమైన దివ్య అక్షంతలు పంచుతామని వెం కటేశ్వర స్వామి దేవాలయం నుండి ఈ కార్యక్రమం మొదలవుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరా రు.ఈ కార్యక్రమంలో ఉ ప్పలపాటి జగదీష్, కర్ల రాం బాబు, నితీష్ పాండే, వనపర్తి పద్మారావు, కుసునూ రు నరసింహారావు, చిట్టెం ఆంజనేయులు, కొమ్మమర నాగేంద్రబాబు, బోయిన గోపాలరావు, పాటిబండ్ల గి రీష్, కోనేటి మౌళి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర సక్సెస్ కోరుతూ త్రీ కే రన్



నూజివీడు, డిసెంబరు 22, ప్రజాపాలన ప్రతినిధి: "ఆడుదాం ఆంధ్రా" అనే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ నూజివీడు పట్టణంలో శనివారం త్రీ కే రన్ నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు పచ్చజెండా ఊపి 3కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ సచివాలయం నుండి స్టేట్ లెవెల్ వరకు క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి విజేతలుగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్రా" ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈనెల 26వ తేదీ నుండి "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమం కొనసాగుతుందని, "ఆడుదాం ఆంధ్రా" విజయవంతం కోరుతూ నిర్వహించిన 3కే రన్ లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

3కే రన్ విజేతలకు బహుమతులు :

"ఆడుదాం ఆంధ్రా" విజయవంతం కావాలని కోరుతూ నిర్వహించిన 3కే రన్ లో బాలికల విభాగంలో ఎస్ కే ఆఫ్షా ప్రధమ, బేతాళ ప్రభు దీపిక ద్వితీయ, బుర్రి ప్రగతి తృతీయ స్థానాలు సాధించారు. బాలుర విభాగంలో తాడేపల్లి సంజయ్ ప్రధమ, లావా కరియా అర్జున్ ద్వితీయ, ఆకాష్ తృతీయ స్థానాలు పొందారు. ప్రథమ స్థానం పొందిన బాల బాలికలకు ఐదువేల రూపాయల నగదు, ట్రోఫీ, మెడల్,ప్రశంసా పత్రం అందించారు. ద్వితీయ స్థానం పొందిన బాల బాలికలకు 3000 రూపాయల నగదు ట్రోఫీ, మెడల్, ప్రశంస పత్రం అందించారు. తృతీయ స్థానం సాధించిన బాల బాలికలకు 2000 రూపాయల నగదు,ట్రోఫీ, మెడల్, ప్రశంస పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ పూజిత, డి.ఎస్.ఈ అశోక్ కుమార్ గౌడ్, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఎండిఓ విజయకుమార్, మండల తాసిల్దార్ ఎల్లారావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన అధిపతులు, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి ము క్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్ట ణంలో వేంచేసియున్న శ్రీ రంగనాయక స్వామివారి దే వస్థానంలో జరుగుచున్న మహోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూ ర్య రాము, పున్న ఉపేంద్ర, భారత జగన్, కుమ్మరి కుం ట్ల సత్యమరావు, తుమ్మడపు మణికంఠ తదితరులు పాల్గొన్నారు

## ఉండిలో జనంలోకి జనసేన కార్యక్రమం



ఉండి, డిసెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు శనివారం ఉండి నియోజకవర్గంలోని ఉండి గ్రామంలో జనం పాల్గొని ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ మేనిపెస్టోను, సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసును ప్రజలకు తెలియజేస్తూ గాజు గ్లాస్ గుర్తుకే అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలిపించాలని జుత్తుగ నాగరాజు ప్రజలను కోరారు. కార్యక్రమంలో 4 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ఆకివీడు పట్టణ కమిటీ అధ్యక్షులు, ఆకివీడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్, కమిటీ ల కార్యవర్గ సభ్యులు, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా ను విజయవంతం చేయండి

### క్రీడాకారులు ప్రదర్శన




గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 23.: ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు గ్రామస్థాయిలో కబాడీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కోకో, క్రికెట్ అనే ఆటలునిర్వహించబడతాయన్నారు. అనంతరం ఈనెల 10 ,11 ,12 వ తేదీల్లో గ్రామస్థాయిలో నెగ్గిన టీములకు మండల స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. తదుపరి విజేతలైన వారికి నియోజకవర్గం, జిల్లాస్థాయిలోను పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. సదస్సు అనంతరం ప్రజాప్రతినిధులు క్రీడాకారులు కలిసి మండల కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయాలని కోరుతూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, ఆ జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, వైకాపా కన్వీనర్ పాటి రాంబాబు, ఎంపీడీవో కె పద్మజ్యోతి, సచివాలయం సిబ్బంది సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గేదెల కాపరి మృతి



కంచికచర్ల,డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: కంచికచర్ల మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన ముప్పాళ్ళ మ రియదాసు అనే వ్యక్తి ప్రమాద వ శాత్తు కృష్ణా నదిలో కాలుజారి గల్లంతయ్యాడుపశు వులు కాయటానికి వెళ్లి కృష్ణానది దాటుతుండగా ప్ర మాదవశాత్తు కాలు జారిపడి మునిగిపోయాడు.స్థా నికుల అందించిన సమాచారం మేరకు సంఘటన స్థ లానికి చేరుకున్న కంచికచర్ల పోలీసులు గాలింపు చ ర్యలు ముమ్మరం చేసి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్ట్ మార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉ న్నారు మరియదాసు మృతి చెందడంతో కుటుంబ స భ్యుల రోదనలు మిన్నంటాయి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 24, డిసెంబరు 2023**

## ఈవీఎమ్‌లపై అనుమానాలు ఎందుకు?

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎమ్)లపై చర్చ మళ్లీ ప్రారంభమయింది. ఇందులో కొత్తదనమేదీ లేదు. అదే సందర్భం, అవే వాదనలు. వాదకులూ పాతవారే. ఈ వివాదాన్ని ఎలా పరిష్కరించాలి లేదా దానిపై అర్థవంతంగా ఎలా చర్చ జరపాలి అన్న విషయాలపై స్పష్టత లేదు. అదృష్టవశాత్తు ఈ ఎడతెగని చర్చను ముగించడానికి ఒక మార్గం ఉన్నది. మన ప్రజాస్వామ్య విధానంలో కొంత నమ్మకాన్ని నిలుపుకున్న అంశాలను కాపాడుకోదలుచుకుంటే మనం సత్వరమే దానిని ఉపయోగించుకోవాలి. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి సమావేశం ఈవీఎమ్‌లపై చర్చను మళ్లీ పురిగొల్పింది. 'ఈవీఎమ్‌ల సక్రమతపై అనేక అనుమానాలు ఉన్నాయి. వాటిని అనేక మంది నిపుణులు, ఎన్నికల వ్యవహారాల అనుభవజ్ఞులు లేవనెత్తుతున్నారు' అని 'ఇండియా' సమావేశంలో ప్రవేశపెట్టిన ఏకైక, ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం పేర్కొంది. తిరిగి బ్యాలెట్ పత్రాల పద్ధతిని అనుసరించాలని వారేమీ కోరడం లేదు. అయితే ఒక భిన్న సూచన చేస్తున్నారు : 'ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయిల్' (వీవీప్యాట్) స్లిప్ బ్యాలెట్ పెట్టెలో పడిన తరువాత దానిని ఓటర్‌కు అప్పగించాలి. ఓటర్ తాను ఓటు వేయదలుచుకున్న అభ్యర్థికే తన ఓటు పడిందో లేదో నిర్ధారించుకుని వీవీప్యాట్ స్లిప్‌ను ఒక ప్రత్యేక బ్యాలెట్ బాక్స్‌లో వేస్తాడు. అలా వేసిన వీవీప్యాట్ స్లిప్‌లను పూర్తిగా లెక్కించాలి'. ఈ పద్ధతిని అనుసరిస్తే నిష్పాక్షిక, స్వేచ్ఛాయుత ఎన్నికలలో ప్రజల విశ్వాసం పునరుద్ధరణ అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ వాదనను మరింత నిశితంగా పరిశీలించే ముందు ఒక విషయాన్ని వెల్లడించదలుచుకున్నాను. ఈవీఎమ్ సంశయగ్రస్తులు, ఈవీఎమ్ విశ్వాసులుగా విడిపోయిన రాజకీయ ప్రపంచంలో నేను రెండో వర్గంలో ఉన్నాను. గత పదిహేనేళ్లలో దేశ రాజకీయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసిన ప్రధాన ఎన్నికల ఫలితాలను మోసపూరితంగా సాధించారనే ఆరోపణను నేను విశ్వసించడం లేదు. తమ పార్టీ ఓటమికి ఈవీఎమ్‌లే కారణమన్న మమతా బెనర్జీ ఆరోపణను నేను అంగీకరించలేదు. ఇప్పుడు బీజేపీ అధికార ప్రతినిధిగా ఉన్న జీవీఎల్ నరసింహారావు గతంలో ఈవీఎమ్‌లకు వ్యతిరేకంగా రాసిన పుస్తకంతో నేను ఏకీభవించలేదు. అలాగే బీజేపీకి చెందిన ఇతర నేతల ఆక్షేపణలనూ నేను సమ్మతించలేదు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో తమ పార్టీ పరాజయానికి ఈవీఎమ్‌లే కారణమన్న కాంగ్రెస్ నాయకుల వాదనలనూ నేను ఆమోదించలేదు. అసలు ఈవీఎమ్‌లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అందుకు మూడు కారణాలు ఉన్నాయి. అవి: (1) ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌పై అపనమ్మకం. ఏ ఎలెక్ట్రానిక్ ఉపకరణాన్ని అయినా ప్రోగ్రామింగ్ చేసి. నేర్పుగా లక్షిత ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. యంత్రం ఎంత నవీనమైనది అయితే అంతగా దాన్ని సొంత లక్ష్యాలకు ఉపయోగించుకోవడానికి గరిష్ఠ అవకాశమున్నది. (2) ప్రస్తుత ప్రభుత్వం పట్ల రాజకీయ శంకలు ఆ అపనమ్మకాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వ అగ్రనాయక ద్వయానికి నైతిక సంకోచాలు ఉన్నాయని భావించే రాజకీయ వేత్తలు ఎంతమంది ఉంటారు? బహుశా ఎవరూ ఉండరేమో?! మీ మనసులో ఒక ఆలోచనా ప్రయోగాన్ని చేయండి: ఈవీఎమ్‌లను హ్యాక్ చేసేందుకు సురక్షితమైన, పూర్తిగా ఆధారపడదగ్గ మార్గముందని ఎవరైనా ఆ నాయక ద్వయానికి చెప్పారనుకోండి. ఏవో నైతిక భయాలతో వారు ఆ మార్గాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా ఉంటారా? (3) సంస్థాగత అపనమ్మకం. ఇదే కుట్ర సిద్ధాంతంగా పరిణమించిందని చెప్పవచ్చు. విచారకరమైన విషయమేమిటంటే ఎన్నికల సంఘం అధికారాలు, స్వతంత్ర ప్రతిపత్తి శీఘ్రగతిని హరించుకుపోతున్నాయి. అధికారంలో ఉన్నవారు చేసే చట్ట విరుద్ధ డిమాండ్‌లను ఎన్నికల సంఘం ప్రతిఘటించగలదని విశ్వసించేవారు ఎవరూ లేరు. ప్రభుత్వంతో ఎన్నికల సంఘం కుమ్మక్కయిందని నమ్మేవారే సంఖ్యా నేకంగా ఉన్నారనడంలో సందేహం లేదు. ఈ మూడు వాదనలూ సక్రమమైనవే. ఈవీఎమ్‌లను పాలకులు తమ సొంత ప్రయోజనాలకు మోసపూరితంగా ఉపయోగించుకోవడం నిజంగా జరుగుతుందనే విషయాన్ని అవి రుజువు చేస్తున్నాయి. అయితే ఒక నిర్దిష్ట ఎన్నికలలో అలా జరిగిందన్నదాన్ని అది నిరూపించదు. ఎన్నికల ఫలితాలను మొత్తంగా మార్చివేసేలా ఆ హస్త లాఘవం జరిగిందనడాన్ని కూడా అది నిరూపించదు. ఈవీఎమ్‌లపై ఆరోపణలకు రుజువులు చూపాలని నేను చాలా సంవత్సరాలుగా అడుగుతున్నాను. అయితే సహేతుకమైన అనుమానాలకు నిలిచే రుజువులు వేటినీ ఎవరూ నాకు చూపనే లేదు. మధ్యప్రదేశ్ శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికలనే తీసుకోండి. వాటి ఫలితాలు అనూహ్యమైనవి రాజకీయ పరిశీలకులుగానీ, పాత్రికేయులుగానీ ఎవరూ అలాంటి ఫలితాలను ఊహించనే లేదు. బీజేపీకి ఘన విజయం దక్కనున్నట్టు (ఒక్క ఎగ్జిట్ పోల్‌లో మినహా) ఏ ఓటర్ల సర్వేలోనూ వెల్లడికాలేదు. ఎన్నికల సమయంలో నేను ఆ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించాను. ఏ పార్టీకి అనుకూలంగా పవనాలు వీస్తున్నట్టు నాకు అనిపించలేదు. మధ్యప్రదేశ్ ఎన్నికల ఫలితాలను నేనూ నమ్మలేకపోయాను. అవి అనుమానాస్పదంగా ఉన్నాయని నేను ఇప్పటికీ భావిస్తున్నాను. విజేతకు లభించిన ఓట్ల సంఖ్య, సీట్ల బలం నమ్మదగినవిగా కనిపించడం లేదు. అయినప్పటికీ ఆ ఫలితాలను ఈవీఎమ్‌లకు వ్యతిరేకంగా పరిగణించడానికి ఎంత మాత్రం వీలులేదు. పోస్టల్ బ్యాలెట్స్, ఈవీఎమ్ ఓట్ల లెక్కింపు మధ్య పొంతన కుదరడం లేదు. ఇది అసాధారణమైన విషయమే. అయితే అలా జరగడం ఇదే మొదటిసారి కాదు. చిన్న పార్టీలు, ఇండిపెండెంట్లకు లభించిన ఓట్ల సంఖ్య తగ్గుదల, అదే సమయంలో బీజేపీకి నమ్మలేని రీతిలో ఓట్లు పెరగడం వింతగా ఉన్నది. విచిత్రంగా ఉన్నప్పటికీ అలా జరగడం అసాధ్యమేమీ కాదు. ఇదే ఈ చర్చలో ఉన్న సమస్య. ఈవీఎమ్‌లను విశ్వసించేవారు వాటిని అధికార పక్షం దుర్వినియోగపరిచిందనడానికి రుజువులు చూపమని అడుగుతున్నారు. ఈవీఎమ్‌ల సంశయగ్రస్తులు వాటి సాంకేతిక అనుల్లంఘనీయతను తిరుగులేని విధంగా రుజువు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎన్నికల సంఘం ఇటువంటి రుజువులను ఆచరణాత్మకంగా ప్రదర్శించలేదు. బహుశా చూపదు కూడా. అయితే ఈవీఎమ్‌ల సక్రమతపై చర్చ ఇలానే కొనసాగడాన్ని అనుమతించకూడదు. మన ప్రజాస్వామిక సంస్థలు, ప్రక్రియలు శీఘ్రగతిన హరించుకుపోతున్నాయి. ఎన్నికలు పోటీపడుతున్న పక్షాల మధ్య సమస్థాయిలో జరగుతున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

## ఆహారం లో గ్లైసెమిక్ ఇండెక్స్ పాత్ర పై శ్రద్ధ వహించాలి

తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) ఆహారం జీర్ణం మరియు నెమ్మదిగా శోషించబడతాయి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఈ ఆహారాలు తరచుగా మధుమేహం ఉన్నవారికి లేదా వారి రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి చూస్తున్న వారికి సిఫార్సు చేయబడతాయి. గ్లైసెమిక్ ఇండెక్స్ వివిధ కారణాలు ప్రభావితమవుతుంది గమనించడం ముఖ్యం, వంట పద్ధతులు, మంచి ఆహార ఆరోగ్య అలవాట్లు, వైవిధ్యంతో కూడిన వంటలు, భోజనంలో ఇతర ఆహారాలు ఉండటం తప్పనిసరి. తక్కువ జిఐ ఆహారాలతో అధిక-జిఐ ఆహారాలను కలపడం కూడా భోజనం యొక్క మొత్తం గ్లైసెమిక్ ప్రభావాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అదనంగా, ఆహారాలకు వ్యక్తిగత ప్రతిస్పందన మారవచ్చు, కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం వ్యక్తిగతీకరించిన సలహా కోసం ఆరోగ్య సంరక్షణ నిపుణులు లేదా నమోదిత డైటీషియన్‌ను సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది. పండ్లు ఫ్రక్టోజ్‌తో సహా సహజ చక్కెరలను కలిగి ఉంటాయి, ఇది ఒక రకమైన చక్కెర. మధుమేహం ఉన్న వ్యక్తులకు, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడం చాలా ముఖ్యం పండ్లు సహా వివిధ ఆహారాలు రక్తంలో చక్కెర ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడం ముఖ్యం. పండ్లలో సాధారణంగా పండ్ల రసాల కంటే ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఫైబర్ చక్కెర శోషణ నెమ్మదిస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. పండ్ల రసాల కంటే బెర్రీలు, యాపిల్, బేరి, సిట్రస్ పండ్లు వంటి పండ్లు తీసుకోవాలి. పండ్లు పోషకమైనవి అయినప్పటికీ, భాగం పరిమాణాన్ని గుర్తుంచుకోవడం ముఖ్యం. తక్కువ జిఐ పండ్లు కూడా పెద్ద పరిమాణంలో తినడం రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. ఆహారాన్ని సమతుల్యం చేయడానికి మొత్తం గ్లైసెమిక్ ప్రభావాన్ని తగ్గించడం సహాయపడటానికి ప్రోటీన్ లేదా ఆరోగ్యకరమైన కొవ్వు మూలంతో పండ్లను జతచేయడాన్ని పరిగణించాలి. కొన్ని పండ్లలో మిగతా వాటి కంటే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ జిఐ ఉంటుంది. బెర్రీలు (స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, రాస్ప్బెర్రీస్), చెర్రీస్, ద్రాక్షపండు మరియు యాపిల్ సాధారణంగా తక్కువ-జిఐ పండ్లుగా పరిగణిస్తారు. పుచ్చకాయ మరియు పండిన అరటి వంటి అధిక-జిఐ పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను మరింత వేగంగా పెంచుతాయి. వీటిని మితంగా



తీసుకోవడం మంచిది. గ్లైసెమిక్ లోడ్ ఆహారంలో కార్బోహైడ్రేట్ల నాణ్యత మరియు పరిమాణం రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటుంది. ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందనే దాని గురించి మరింత ఖచ్చితమైన చిత్రాన్ని అందిస్తుంది. కొన్ని పండ్లలో ఎక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండవచ్చు కానీ వాటి తక్కువ కార్బోహైడ్రేట్ కంటెంట్ కారణంగా తక్కువ గ్లైసెమిక్ లోడ్ ఉంటుంది. పండ్ల పట్ల ప్రతి వ్యక్తి యొక్క ప్రతిస్పందన మారవచ్చు. మధుమేహం ఉన్న వ్యక్తులు వారి రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం చాలా ముఖ్యం మరియు వివిధ పండ్లు వారిని వ్యక్తిగతంగా ఎలా ప్రభావితం చేస్తాయో గమనించాలి.

మధుమేహం ఉన్న వ్యక్తులు వారి పోషకాహార అవసరాలకు అనుగుణంగా మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడే వ్యక్తిగతీకరించిన మరియు స్థిరమైన భోజన ప్రణాళికను రూపొందించడానికి రిజిస్టర్డ్ డైటీషియన్ లేదా న్యూట్రిషనిస్ట్‌తో సహా వారి ఆరోగ్య సంరక్షణ బృందంతో కలిసి పనిచేయడం చాలా కీలకం. మధుమేహం ఉన్న వ్యక్తులకు పండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగం కావచ్చు, అయితే ఆలోచనాత్మక ఎంపికలు చేయడం, భాగాల పరిమాణాలను పరిగణనలోకి తీసుకోవడం మరియు రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం చాలా ముఖ్యం. ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సంప్రదింపులు వ్యక్తిగత ఆరోగ్య అవసరాలు మరియు ప్రాధాన్యత ఆధారంగా తగిన సలహాలను అందించవచ్చు. మధుమేహాన్ని నిర్వహించడానికి, ఆరోగ్యాన్ని నిర్వహించడానికి బాగా సమతుల్య మరియు పోషకమైన ఆహారం అవసరం. మధుమేహానికి అనుకూలమైన ఆహారం యొక్క లక్ష్యం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, బరువును నిర్వహించడం మరియు సమస్యల ప్రమాదాన్ని తగ్గించడం. మధుమేహం-స్నేహపూర్వక ఆహారం కోసం చాలా మార్గదర్శకాలు ఉన్నాయి.

**కార్బోహైడ్రేట్ నిర్వహణ:** తృణధాన్యాలు ఎంచుకోండి: శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా రాగి, జొన్న, సజ్జ, ఆరికలు, సామలు, కొర్రలు బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్ మరియు హోల్ వీట్ బ్రెడ్ వంటి తృణధాన్యాలను ఎంచుకోండి. భాగం పరిమాణాలను నియంత్రించండి: కార్బోహైడ్రేట్ తీసుకోవడం నియంత్రించడంలో సహాయపడటానికి భాగం పరిమాణాలను గుర్తుంచుకోండి.

**కూరగాయలు:** వెరైటీ కూరగాయలు తినండి: ఆకుకూరలు, బ్రోకలీ, కాలీఫ్లవర్, మిరియాలు మరియు టమోటాలు వంటి వివిధ రకాల పిండి లేని కూరగాయలను చేర్చండి. పిండి కూరగాయలను పరిమితం చేయలి, బంగాళాదుంపలు మరియు మొక్కజొన్న వంటి పిండి కూరగాయలను తినేటప్పుడు మితంగా ఉండటం ముఖ్యం.

**ప్రోటీన్ మూలాలు:** లీన్ ప్రొటీన్లు: స్కిన్‌లెస్ పౌల్ట్రీ, ఫిష్, టోఫు, లెగ్యూమ్స్ మరియు తక్కువ కొవ్వు డైరీ వంటి లీన్ ప్రొటీన్ మూలాలను ఎంచుకోండి. సంతృప్త కొవ్వులను నియంత్రించండి: మాంసం యొక్క సన్నని కోతలను ఎంచుకోవడం మరియు కనిపించే కొవ్వులను తొలగించడం ద్వారా సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులను పరిమితం చేయాలి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు:** ఆరోగ్యకరమైన కొవ్వులను ఎంచుకోండి: అవకాడోలు, గింజలు, గింజలు మరియు ఆలివ్ నూనె వంటి ఆరోగ్యకరమైన కొవ్వుల మూలాలను చేర్చండి. సంతృప్త మరియు ట్రాన్స్ ఫ్యాట్‌లను పరిమితం చేయండి, వేయించిన ఆహారాలు మరియు ప్రాసెస్ చేసిన స్నాక్స్‌లో ఉండే సంతృప్త కొవ్వుల తీసుకోవడం తగ్గించండి.

డైరీ లేదా డైరీ ప్రత్యామ్నాయాలు: తక్కువ కొవ్వు ఎంపికలను ఎంచుకోండి, తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పాల ఉత్పత్తులు లేదా బాదం లేదా సోయా పాలు వంటి మొక్కల ఆధారిత ప్రత్యామ్నాయాలను ఎంచుకోండి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అధిక-ఫైబర్ ఎంపికలు, బీన్స్, కాయధాన్యాలు, తృణధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లు వంటి అధిక ఫైబర్ ఆహారాలు రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడతాయి.

**జోడించిన చక్కెరలను పరిమితం చేయండి:** లేబుల్‌లను చదవండి: ప్రాసెస్ చేసిన ఆహారాలలో దాగి ఉన్న చక్కెరల గురించి తెలుసుకోండి మరియు చక్కెర పానీయాలు మరియు డెజర్ట్‌ల తీసుకోవడం పరిమితం చేయండి.

**భోజన సమయం:** స్థిరమైన భోజనం, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడటానికి రోజంతా ఖాళీగా ఉండే సాధారణ మరియు సమతుల్య భోజనం కోసం లక్ష్యంగా పెట్టుకోండి.

స్నాక్స్‌ను పరిగణించండి: విపరీతమైన ఆకలి మరియు అతిగా తినడం నిరోధించడానికి ఆరోగ్యకరమైన స్నాక్స్ ప్రణాళికలో భాగం కావచ్చు.

**హైడ్రేషన్:** నీరు ఉత్తమం, నీటిని ప్రాథమిక పానీయంగా ఎంచుకోండి, చక్కెర పానీయాలను పరిమితం చేయండి.

**రెగ్యులర్ మానిటరింగ్ మరియు ప్రొఫెషనల్ గైడెన్స్:**

తరచూ బ్లడ్ షుగర్ స్థాయిలను పర్యవేక్షించడం అవసరం, వివిధ ఆహారాలు ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడానికి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వ్యక్తిగతీకరించిన ప్రణాళికను రూపొందించడానికి రిజిస్టర్డ్ డైటీషియన్ లేదా న్యూట్రిషనిస్ట్‌తో సహా హెల్త్‌కేర్ టీమ్‌తో కలిసి పని చేయాలి. వ్యక్తిగత అవసరాలు మారవచ్చు , వ్యక్తిగత ప్రాధాన్యతలు, ఆరోగ్య లక్ష్యాలు ఏదైనా నిర్దిష్ట వైద్య పరిస్థితులకు అనుగుణంగా ఆహార ఎంపికలను రూపొందించడం ముఖ్యం. మధుమేహ నిర్వహణ ప్రణాళికకు వ్యక్తిగతీకరించిన సలహా మరియు సర్దుబాట్ల కోసం ఎల్లప్పుడూ ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించాలి.

**డా. యం. అఖిల మిత్ర, ప్రకృతి వైద్యులు**

## రాష్ట్ర ఎన్నికల్లో కీలకం కానున్న మైనారిటీలు !

మణిపూర్‌లో క్రిస్టియన్లపై దాడులు చేసినా కేంద్రంలోని, ఆ రాష్ట్రంలోని బిజెపి సర్కారు సరిగ్గా స్పందించలేదనే అసంతృప్తి ఎ.పి లోనూ నెలకొని ఉంది. ఈ ఘటనపై పలు క్రిస్టియన్ సంఘాలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. పై పరిణామాలతో ముస్లిం, క్రిస్టియన్ సామాజిక వర్గాలు బిజెపి పై ఆగ్రహంతో, ఆ పార్టీతో అంటకాగే పార్టీని కూడా శిక్షించాలనే దృఢ నిశ్చయంతో ఉన్నాయి. అయితే రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి, టిడిపి-జనసేన కూటమి మైనార్టీల భావాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే ఎదురుదెబ్బ తప్పదు. వేసవి కాలంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు చలికాలంలోనే వేడిని పుట్టిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలుగువారి దృష్టి అంతా ఆంధ్రా ఎన్నికలపైనే ఉంది. సంక్షేమ పథకాలే తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని వైఎస్ఆర్‌సిపి ఆశిస్తుండగా, ప్రభుత్వ వ్యతిరేకతతో అధికార మార్పిడి ఖాయమని టిడిపి-జనసేన కూటమి భావిస్తోంది. ఆ పార్టీలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రభుత్వ వ్యతిరేకత వంటి అంశాలపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. అంతకంటే ఎక్కువగా ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నారని చెప్పవచ్చు. మైనార్టీల జనాభా, గత ఎన్నికల్లో వారు అనుసరించిన విధానం అంశాలను



పరిశీలించడంతోపాటు ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులను కూడా పరిగణలోకి తీసుకుంటూ 'పీపుల్స్ పల్స్' శాస్త్రీయంగా అధ్యయనం చేసింది. ఎపి లో సుమారు పది శాతం ముస్లింలు, ఒక శాతం క్రిస్టియన్లు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి లతో పాటు అగ్రవర్ణాలలో కూడా మత మార్పిళు జరగుతున్నాయి (ఇలాంటివి అధికారిక గణాంకాల్లో వ్యక్తం కావు). ఎన్నికల్లో మైనార్టీల ప్రభావం ఉండబోతోంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో పది శాతానికి పైగా, కడప, కర్నూలు జిల్లాలలో పదిహేను శాతానికి పైగా మైనార్టీలున్నారు. ప్రధానంగా ముస్లింలు 64 స్థానాలకు పైగా అసెంబ్లీ నియోజక వర్గాల్లో నిర్ణయాత్మకంగా ఉన్నారని అంచనా. మైనార్టీల నిర్ణయం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల కంటే బిజెపి పైనే అధికంగా ఆధారపడి ఉంటోంది. ఇక్కడి పార్టీలు బిజెపి కి అనుకూలంగా, వ్యతిరేకంగా వ్యవహరించే తీరునుబట్టి ముస్లింలు నిర్ణయం తీసుకుంటారని గత ఎన్నికల అనుభవాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో టిడిపి, వైఎస్ఆర్‌సిపి గత ఎన్నికల్లో పొందిన ముస్లిం ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఎస్‌డిఎస్-లోక్‌నీతి డేటాను పరిశీలిస్తే బిజెపి తో పొత్తు పెట్టుకోకుండా పోటీ చేయడంతో టిడిపి 1996లో 36.7 శాతం, 1998లో 46.6శాతం, 2009లో 24.8శాతం, 2019లో 46శాతం ముస్లిం ఓట్లు పొందింది. అదే బిజెపి తో కలిసి పోటీ చేసిన 1999లో 28.2శాతం, 2004లో 34శాతం, 2014లో 33శాతం ముస్లిం ఓట్లు పొందింది. బిజెపి తో పొత్తు పెట్టుకొని పోటీ చేసినప్పుడు ముస్లిం మద్దతు కోల్పోతున్న టిడిపి, బిజెపి తో కలవకుండా పోటీ చేసినప్పుడు మాత్రం అధికంగా ముస్లిం ఓట్లను పొందుతోంది. బిజెపి తో పొత్తు లేకుండా 2009లో పోటీ చేసిన టిడిపి కి 24.8 శాతం ఓట్లే రావడానికి ప్రధాన కారణం అప్పుడు జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కీలక దశలో ఉండడమే. రాష్ట్ర విభజన తర్వాత వైఎస్ఆర్‌సిపి 2014లో రికార్డు స్థాయిలో 66 శాతం మైనార్టీల మద్దతు పొందింది. అదే 2019 ఎన్నికలొచ్చే సరికి 17 శాతం ఓట్లు కోల్పోయి 49 శాతం ఓట్లే పొందింది. దీనికి ప్రధాన కారణాలు ఆ ఎన్నికలకు ముందు జగన్ బిజెపి కేంద్ర నాయకులతో సత్సంబంధాలు కొనసాగించ డంతో పాటు చంద్రబాబు బిజెపి కి వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరించడం. ఈ చరిత్రలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఏ మాత్రం ప్రభావం లేని బిజెపి పరోక్షంగా ఇతర పార్టీల గెలుపోటములపై ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు. వైఎస్. రాజశేఖర రెడ్డిని తమ ఆరాధ్య దైవంగా భావించే వైఎస్ఆర్‌సిపి ప్రస్తుతం వైఎస్ఆర్ ప్రధాన ఆశయమైన సెక్యులర్ భావాలకు తిలోదకాలిస్తుందనే

# నేడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

భారతదేశంలో వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబరు 24 నుండి అమలులో ఉన్న విషయం అందరికీ తెలిసినదే. అక్రమ, అన్యాయ, అనుచిత వ్యాపార లావాదేవీల నుండి వినియోగదారుని రక్షించే ఉద్దేశంతో ఈ చట్టం ఏర్పాటు చేయబడింది. తరువాత 91, 93,2002-2019 లలో ఈ చట్టం సవరించబడింది. ప్రస్తుతం వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలులో ఉంది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులోకి వచ్చి సుమారు 4 దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ, వినియోగదారులు తమ హక్కుల గురించి సరిగా బోధించబడక తరచుగా మోసపోతూనే ఉన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం యొక్క సమర్థవంతమైన, పటిష్టమైన అమలుకై, వినియోగదారుల సంక్షేమం కొరకు ఇండియాకన్జ్యూమర్‌ప్రొటెక్షన్‌ఆర్గనైజేషన్‌ప్రభుత్వానికిచేస్తున్న సూచనలు

1.దేశంలో మరింత సమర్థవంతమైన, పటిష్టమైన వినియోగదారు విధానం, ప్రచారం.

దేశంలో మరింత సమర్థవంతమైన వినియోగదారు విధానాన్ని రూపొందించడం ద్వారా, దానిని ప్రభుత్వం ప్రాధాన్యతగా పరిగణించాలి. వినియోగదారుల ప్రయోజనాలకు సంబంధించిన అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలను ఈ పాలసీ పరిధిలోకి తీసుకురావాలి. ఇందులోభాగంగా, వినియోగదారుల రక్షణ ప్రచారాన్ని సమగ్ర జాతీయ ప్రచారంగా మార్చాలి. వినియోగదారుల రక్షణకు సంబంధించిన ప్రచారాన్ని తీవ్రతరం చేయాలి. పాఠశాల స్థాయి నుండి మొదలుకొని ప్రతి స్థాయిలో వినియోగదారుల రక్షణను పాఠ్యాంశాలలో చేర్చాలి. వినియోగదారుల రక్షణకు కోసం ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇవ్వాలి.

2. ప్రాథమిక అవసరాలు తీర్చుకునే హక్కు.

దేశంలోని ప్రతి వినియోగదారునికి, అంటే ప్రతి పౌరునికి, ఆహారం, దుస్తులు, నివాసం, విద్య, వైద్యం, నీరు, విద్యుత్ మరియు పారిశుధ్యం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చుకునే హక్కు ఇవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వము బాధ్యత వహించాలి. సమాజంలోని వికలాంగ, పేద వర్గానికి వస్తువులు, సేవలు ఉచితంగా అందించాలి. సమర్థ వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండాలి. అందుకు అనుగుణంగా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి. ధరల నియంత్రణ, పర్యవేక్షణ కొరకు పటిష్టమైన కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. తద్వారా బ్లాక్ మార్కెటింగ్ ని సమర్థవంతంగా నియంత్రించాలి.

3.అవినీతి రహిత, పారదర్శక, పరిపాలన.

దేశంలోని వినియోగదారులకు అవినీతి రహిత, పారదర్శక, సున్నితమైన మరియు జవాబుదారీతనంతో కూడిన పాలన/ పరిపాలన అందుబాటులో ఉండేలా సమగ్ర, ప్రభావవంతమైన చర్యలు తీసుకోవాలి. పన్నుల వ్యవస్థలోని విధానపరమైన సంక్లిష్టతలను తొలగించి వినియోగదారులకు అనుకూలమైనదిగా మార్చాలి. సబ్సిడీ విషయంలో, లక్ష్య వినియోగదారుని గుర్తించి, పారదర్శక పద్ధతిలో అమలు చేయాలి.

4.కల్తీ, నకిలీ, నాసిరకం వస్తువులు, సేవల నుండి రక్షణ.

నకిలీ, కల్తీ, నాసిరకం, సురక్షితం కాని వస్తువులు, సేవలను నేరుగా దేశంలోని మార్కెట్‌లలో లేదా ఆన్‌లైన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విక్రయించడంపై సమర్థవంతమైన నిషేధం ఉండాలి. వస్తువుల నాణ్యత, పరిమాణం, ప్రమాణాలలో తారుమారు చేయడం ద్వారా లేదా అన్యాయమైన వ్యాపార పద్ధతులు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, గుత్తాధిపత్య ధోరణుల ద్వారా మోసం,దోపిడీని సమర్థవంతంగా ఆపాలి. దీని కోసం, సంబంధిత చట్టాల అమలును నిర్ధారించాలి. చట్టాలను కఠినతరం చేయాలి.

5. వినియోగదారుల రక్షణ కోసం బలమైన పరిపాలనా ఫ్రేమ్‌వర్క్.

రక్షణ, సమాచారం, ఎంపిక, వినికిడి, పరిహారం మరియు వినియోగదారు విద్యతో సహా దేశంలో వినియోగదారుల హక్కుల ప్రభావవంతమైన లభ్యతను నిర్ధారించడానికి తగిన సంస్థలు, అధికారులు, నియంత్రకాలు, కమీషన్లు మరియు పరిపాలనా యంత్రాంగాలను సృష్టించాలి. మెరుగైన సమన్వయం,చర్య కోసం వినియోగదారులకు సంబంధించిన ప్రతి విభాగం/ సంస్థలో ప్రత్యేక వినియోగదారు రక్షణ సెల్‌లను ఏర్పాటు చేయాలి.

6.వినియోగదారుల రక్షణ చట్టం యొక్క ప్రభావవంతమైన అమలు .

వినియోగదారుల రక్షణ చట్టం 2019ని మరింత సమర్థవంతంగా చేయడం ద్వారా,వినియోగదారులకు సకాలంలో సులభంగా, చౌకగా మరియు సత్వర న్యాయం అందించేందుకు చట్టంలో సమగ్ర సవరణలు చేయాలి. ఇందుకోసం వినియోగదారుల కమిషన్లు, వినియోగదారుల రక్షణ మండలిలను మరింత పటిష్టంగా మార్చాలి. వినియోగదారుల కమీషన్లలో నియామకాలు రాత పరీక్ష ద్వారా జరగాలి.

7. వినియోగదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఉండేలా నిబంధవలను సవరించాలి.

వినియోగదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, విద్యుత్, బ్యాంకింగ్, బీమా, విద్య, రియల్ ఎస్టేట్, టెలికాం, పర్యాటకం, రైల్వేలు, వైద్యం, వినోదం, ఫ్యూచర్స్ వంటి వినియోగదారుల ప్రయోజనాలకు నేరుగా సంబంధించిన అన్ని విషయాలలో ప్రస్తుత నిబంధనలు మరియు నియమాలను సమీక్షించడం ద్వారా నియమాలలో మార్పులు చేయాలి. మార్కెట్ మొదలైన వాటిలో వినియోగదారులకు అనుకూలమైన మార్పులు చేయాలి. నియంత్రణ సంస్థలలో వినియోగదారులు భాగస్వామ్యం ఉండాలి. సిటిజన్ చార్టర్, పబ్లిక్ సర్వీస్ గ్యారెంటీ చట్టం మరియు సమాచార హక్కు చట్టాన్ని సమీక్షించి, వినియోగదారుల రక్షణతో అనుసంధానించాలి. పర్యావరణం రక్షణ చట్టాలలో వినియోగదారులను భాగస్వాములను చేయాలి.

8.ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వేదికలు మరియు కమిటీలు.

దేశంలో వినియోగదారుల ప్రయోజనాలకు సంబంధించిన వివిధ చట్టాల నేపథ్యంలో సులభమైన, సరళమైన న్యాయం చౌకగా పొందడానికి, ప్రస్తుత న్యాయ వ్యవస్థలతో పాటు, మెరుగైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. ఇందులో ఆన్‌లైన్ వివాద పరిష్కారం కూడా ఉండాలి. మండల స్థాయి వరకు మధ్యవర్తిత్వ కేంద్రాలు మరియు గ్రామ స్థాయి వరకు వినియోగదారుల పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి. వివాదాలను ప్రత్యామ్నాయంగా పరిష్కరించడానికి వారికి అధికారం ఇవ్వాలి. రాజకీయ నియామకాలకు దూరంగా వినియోగదారుల సంస్థల ద్వారా వీటిని నడపాలి.

9.వినియోగదారుల ఉద్యమాలు/సంస్థల సాధికారత మరియు రక్షణ.

దేశంలోని వినియోగదారుల సంస్థలను పటిష్టంగా, సాధికారతతో తీర్చిదిద్దాలి. వారికి మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రెగ్యులేటర్లు, అధికారులు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, కమిటీలు మరియు కౌన్సిల్‌లలో వినియోగదారుల ప్రయోజనాలతో సమర్థవంతంగా వ్యవహరించే విధంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. వినియోగదారుల ఉద్యమం మరియు రక్షణ పనులతో అనుబంధించబడిన వ్యక్తులు సమర్థవంతంగా పని చేసేలా ప్రత్యేక రక్షణ, భద్రత మరియు సౌకర్యాలను అందించాలి. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ వర్కర్స్ ఏర్పాటు చేయాలి. వారి అద్భుతమైన మరియు అసాధారణమైన పనికి, వారికి జాతీయ గౌరవాలు ఇవ్వాలి. రాజ్యసభలో నామినేటెడ్ కోటా సీట్లలో వారికి ఒక స్థానం ఇవ్వాలి. వినియోగదారుల రక్షణ పనుల కోసం ప్రయాణించేటప్పుడు వారికి రవాణా మరియు వసతి సౌకర్యాలలో రాయితీలు ఇవ్వాలి.

10. అంతర్జాతీయ వేదికలపై భారతీయ వినియోగదారుల ప్రభావవంతమైన న్యాయవాదం.

అంతర్జాతీయ వేదికలు, స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్‌లు, పాలసీ రెగ్యులేటర్‌లు, వాణిజ్య ఒప్పందాలు, ఈవెంట్‌లలో సమర్థవంతమైన న్యాయవాద మరియు భారతీయ వినియోగదారుల ప్రయోజనాలకు సరైన ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి. ప్రపంచీకరణ, సరళీకరణ మరియు బహుళజాతికరణ నేపథ్యంలో దేశం యొక్క వినియోగదారుల రక్షణ ప్రచారాన్ని సమర్థంగా చేయడం ద్వారా, స్వచ్ఛంద వినియోగదారుల సంస్థలను అంతర్జాతీయ భాగస్వామ్యం కోసం ప్రారంభించాలి. దేశంలో అంతర్జాతీయ స్థాయి నిర్వహణ మరియు శిక్షణా కేంద్రాలు, పరీక్షా ప్రయోగశాలలు, ప్రచురణలు, హెల్ప్‌లైన్‌లు, సమాచార, సూచన కేంద్రాలు ప్రారంభించాలి.

**కాట్రగడ్డ సురేష్**
**ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్(ఎ.ఐ.సి.పి.ఒ)**
**ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు**

## సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియంలో క్రిస్మస్ సంబరాలు




బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి:ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు క్రిస్మస్ పండుగ ఆధ్యాత్మిక చింతనతో, భక్తి శ్రద్ధలతో, పవిత్రమైన యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఈ నెల 25న అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం క్రైస్తవ సోదరులకు సంప్రదాయం అని, నందిపల్లి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెట్ మరియు MPSSS ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు పేర్కొన్నారు. శనివారం సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తు క్రీస్తు జయంతి వేడుకలను విద్యార్థిని,విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులతో ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సంధ్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మండల M.E.O-1 పుల్లయ్య,కు M.E.O-2 వెంకటేశ్వర్,కు పాఠశాల కరెస్పాండెన్ట్ ఫాదర్ తలారి బాలరాజు,కు సుపీరియర్ జనరల్ సెల్వ రాయప్పన్,కు మరియు ఫాదర్ బాలసుందరం కు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. పండుగ సధర్భంగా FCN ఫౌండేషన్ సహాయంతో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ తలారి బాలరాజు ప్రతి ఒక్కరికీ నూతన వస్త్రాలు, డిక్షనరీస్, క్రిస్మస్ కానుకగా ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత వివిధ రకాల క్రిస్మస్ పాటలతో, నృత్యాలతో సంబరాల తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిస్టర్ స్వప్న మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ పాఠశాల ఇంకా ఎంతో అభివృద్ధి చెందుతుందని , ఎన్నో కార్యక్రమలను చేపట్టబోతున్నమన్నారు , రాబోవు నూతన సంవత్సరం లో ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరికీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది సిస్టర్ ఆరోగ్య, ఉపాధ్యాయులు జయన్న,లక్ష్మి, పద్మ రాణి,మమత, స్వప్న, హరిత, జయమ్మ, భాస్కర్, చంద్ర మరియు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో బాపట్ల జిల్లా మాజీ సైనికుల అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 23: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపబడినాయి. దేవుని సేవలో ఉన్నటువంటి విశ్రాంత సైనికుడు బ్రదర్ అబ్రహం ద్వారా వాక్యోపదేశం చేయటం విశేషం. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ సైనికులు సర్వ మతాలను గౌరవిస్తారు అని, అందులో భాగంగా నే ఈరోజు సెమీ క్రిస్మస్ వేడుకలను అన్ని మతాల మాజీ సైనికులతో కలిసి ఘనంగా మాజీ సైనికులు కార్యాలయం అవరణలో జరుపుకుంటున్నాము అని తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ యేసు ప్రభువు వారు సూచించిన బాటలో నడుస్తూ ప్రపంచ మానవాళికి శాంతిని మరియు ప్రేమను పంచాలని తెలియ జేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగ స్ఫూర్తి తో భారతీయులు అందరూ సైనికులు వలే ఐకమత్యం గా ఉండాలని ఆకాక్షించారు. భారతీయులు అందరికీ బాపట్ల జిల్లా మాజీ సైనికుల తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆశోధి రామకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పువ్వాడ యెల్లమంద, ముఖ్య సలహాదారులు అల్లావుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, తోట దుర్గా రావు, షేక్ కరీముల్లా, డేవిడ్, అసోసియేషన్ మహిళా సభ్యులు అక్కల తిరుపతమ్మ, ఆడే రాఘవా దేవి, లావణ్య, సుబ్బారెడ్డి, కృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, వూడా నాగరాజు, రాయపూడి శ్రీనివాసరావు,కావూరి వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్, కోకి ధర్మా రెడ్డి సహా మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు రితీష్ అన్న కార్యక్రమం



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గం అట్లూరు మండలం వేమలూరు వద్ద పల్లె పల్లెకు రితీష్ అన్న కార్యక్రమంలో పాదయాత్ర చేస్తున్న రితీష్ కుమార్ రెడ్డి గారికి,విజయమ్మ గారికి సంఘీభావం తెలిపిన మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ లిపుట్టా సుధాకర్ యాదవ్‌లి గారు.. పాదయాత్ర లో ఉన్న రితీష్ గారి తో పాటు పుట్టా సుధాకర్ యాదవ్ నడచి సంఘీభావం తెలపడం జరిగినది. ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి తో పాటు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి వేమాలూరు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా సత్కరించడం జరిగినది... ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# షర్మిల కాంగ్రెస్ కు ఊపిరి పోస్తుందా..?

విజయవాడ, డిసెంబర్ 23,:ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ రిస్క్ తీసుకొని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర విభజనకు పూనుకున్నారు. తెలంగాణ ఏర్పాటుతో కాంగ్రెస్ రాజకీయంగా ఎంతో నష్టపోయింది. రాష్ట్ర విభజనపై సీమాంధ్ర ప్రజల ఆగ్రహంతో ఏపీలో కాంగ్రెస్ పునాదులే కూలిపోయాయి. ప్రత్యేక రాష్ట్రం కలలను సాకారం చేసుకున్న తెలంగాణలో కూడా ఆ పార్టీ అధికారంలోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టిందిదక్షిణాదిన కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టడంతో ఆ పార్టీకి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పునర్వైభవంపై ఆశలు కలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పగ్గాలు ఏపీ జనాకర్షణ నేత దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి తనయ వై.ఎస్ షర్మిలకు అప్పగిస్తారనే ప్రచారంతో ఆ పార్టీ సానూభూతిపరులు ఆమెను ఒక ఆశాకిరణంలో చూస్తున్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించి ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందనే ఆక్రోశంతో ఏపీ ప్రజలు ఆ పార్టీని పాతాళానికి తొక్కేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 2.8 శాతం, పార్లమెంట్ ఎన్నికల్లో 2.86 శాతం, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 1.17 శాతం, పార్లమెంట్ ఎన్నికల్లో 1.31 శాతం ఓట్లతో, ఈ నాలుగు ఎన్నికల్లోనూ ఒక్క స్థానం కూడా సాధించకుండా నోటాతో పోటీపడే పరిస్థితి వచ్చింది.రాష్ట్రంలో ఉనికి కోల్పోయి వెంటిలేటర్‌పై ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు వై.ఎస్.షర్మిల జీవం పోస్తారా అనే చర్చ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోంది. వైఎస్ఆర్ మరణానంతరం రాష్ట్రంలో జరిగిన అనేక రాజకీయ పరిణామాలతో ఆయన కుటుంబం కాంగ్రెస్ పార్టీకి దూరమైంది. ఉమ్మడి ఏపీకి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అరెస్టు కావడం, అనంతరం రాష్ట్ర విభజన పరిణామాలతో వైఎస్ఆర్ కుటుంబం తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది.ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ స్థానాన్ని జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్‌సీపీ భర్తీ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారడంతో ఆ పార్టీ నేతలకు, కార్యకర్తలకు వైఎస్ఆర్‌సీపీ ఒక దిక్సూచిలా కనిపించింది. కాంగ్రెస్‌లోని బడా నేతలు మొదలుకొని కింద స్థాయి కార్యకర్తల వరకు వైఎస్ఆర్ జగన్మోహన్‌రెడ్డి పంచన చేరడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఖాళీ అయ్యింది.వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ స్థానాన్ని భర్తీ చేసిందని చెప్పడానికి 2014లో జరిగిన నందిగామ ఉప ఎన్నికే ఉదాహరణ. ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యే మరణించడంతో జరిగిన ఉప ఎన్నికలో సానుభూతితో వైఎస్ఆర్‌సీపీ పోటీ చేయకుండా పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి పరోక్షంగా మద్దతిచ్చింది. 2014 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 2.5 శాతం ఓట్లు పొందితే, నాలుగు నెలల్లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ 19.55 శాతం ఓట్లు సాధించింది. ఇక్కడ వైఎస్ఆర్‌టీపీ, కాంగ్రెస్ మధ్య జరిగిన ఓట్ల బదిలీని పరిశీలిస్తే ఈ రెండు పార్టీల ఓటర్లు ఒకరేనని చెప్పవచ్చు.టీడీపీకి ప్రత్యర్థిగా ఉంటున్న కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా వైఎస్ఆర్‌సీపీని రాష్ట్ర ప్రజలు ఎంచుకున్నారు. రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పీపుల్స్‌పల్స్ సంస్థ బృందం పర్యటించినప్పుడు 'వైఎస్ఆర్‌సీపీ', 'కాంగ్రెస్' రెండూ ఒకే పార్టీ అని ప్రజలు ఇప్పటికీ భావిస్తుండడం కనిపించింది. అంతేకాక రాష్ట్ర ప్రజలు ఇప్పటికీ 'రాజశేఖరరెడ్డి అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అంటే రాజశేఖరరెడ్డి' అనే అనుకుంటున్నారు.వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డితో విభేదించిన ఆయన సోదరి షర్మిల తన రాజకీయ ఎదుగుదల కోసం మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో వైఎస్ఆర్‌టీపీ ఏర్పాటు చేసి విఫలమయ్యారు. 2021లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి రోజున నూతన పార్టీ స్థాపించి రాష్ట్రంలో 3800 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నా, తెలంగాణ ప్రజల హృదయాలలో మాత్రం ఆమె చోటు సంపాదించుకోలేక పోయారు. తెలంగాణలో రాజకీయంగా వైఫల్యాన్ని గుర్తించిన షర్మిలా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలనుకున్నా, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సమ్మతించకపోవడంతో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించి తెలంగాణలో రాజకీయాలకు దాదాపు స్వస్తి పలికారు. ఆమె తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండాలని కోరుకున్నా కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం షర్మిల సేవలు తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌కే ఎక్కువ అవసరమని గుర్తించింది.ఏపీలో పార్టీ ఉనికినే కోల్పోవడంతో తిరిగి పట్టు సాధించడానికి షర్మిలను ఒక బాణంగా ఉపయోగించుకోవాలని, ఆమెకు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం చూస్తోంది. అయితే పార్టీ భావిస్తున్నట్టు షర్మిల ఇప్పటికిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తేగలరా అనేది సందేహమే.షర్మిల వ్యూహాలను గమనిస్తే రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవని ఆమె మరోసారి నిరూపించారు. వైఎస్ఆర్ అంటే ఆదరాభిమానాలున్న ఆంధ్రప్రదేశ్‌ను ప్రధానంగా రాయలసీమ ప్రాంతాన్ని వదిలేసి తెలంగాణ కోడలిని అంటూ ఆ ప్రాంతాన్ని ఎంచుకోవడం షర్మిల రాజకీయ తప్పిదం. ఇంతకాలం తెలంగాణ కోడలిని అంటూ ఆ ప్రాంతంలో రాజకీయాలు చేసిన ఆమెను ఇప్పుడు ఆంధ్ర ప్రజలు తమ బిడ్డగా ఆదరిస్తారా అంటే ఇప్పటికిప్పుడు చెప్పడం సాధ్యం కాదు. తెలంగాణలో పాదయాత్ర సందర్భంగా వార్తలలో ప్రముఖంగా నిలవడానికి షర్మిల కొంత అత్యుత్సాహం ప్రదర్శించారని ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆమె ఏపీలో ఎలాంటి అడుగులు వేస్తారో చూడాలి.తెలంగాణలో లాగే ఏపీలో కూడా మంచి రోజులొస్తాయని ఆశించడమే తప్పా, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి చేపడుతున్న చర్యలు శూన్యం. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రఘువీరారెడ్డి, శైలజానాథ్, గిడుగు రుద్రరాజు పీసీసీ అధ్యక్షులుగా ఉన్నా పార్టీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. పార్టీ బాగుకు రాష్ట్ర అగ్రనేతలు చిత్తశుద్ధితో పనిచేయడంలేదని దిగువస్థాయి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.ప్రస్తుత పార్టీ చీఫ్ రుద్రరాజు విషయాన్నే తీసుకుంటే ఏదైనా అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తే "నాకు తెలుసు కదా అన్నా....ఎన్ని చూడలేదు...నాకు వదిలి పెట్టండి..." అంటూ ఒక ఊతపదంలా మాట్లాడుతారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే వ్యాఖ్యలు ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్‌లో వినిపిస్తున్నాయి. ఏపీ కాంగ్రెస్‌లో పల్లంరాజు, జేడీ శీలం, కొప్పుల రాజు, బాపిరాజు, కేవీపీ, సుబ్బిరామరెడ్డి వంటి ప్రముఖ నేతలు గత చరిత్రను వల్లె వేసుకుంటూ, సభలు, సమావేశాలకే పరిమితమయ్యారనే విమర్శ పార్టీలో ఉంది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు చాలా ఖర్చుతో కూడుకున్న అంశమని, రిజర్వుడ్ స్థానాల్లో కూడా 20 నుండి 25 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉన్న పరిస్థితులలో ఔత్సాహికులకు ఆర్థికంగా సాయపడడానికి ఇంతకాలం పార్టీ పేరుతో పదవులు అనుభవించిన అగ్రనాయకులు ఎవరూ ముందుకు రావడంలేదనే అభిప్రాయం పార్టీ కార్యకర్తల్లో నెలకొని ఉంది. 2012లో రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో సత్తా చాటుకున్న వైఎస్ఆర్‌సీపీ 2014 ఎన్నికల్లో టీడీపీ చేతిలో ఓడిపోయినప్పుడు కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర అగ్రనేతలు పార్టీ అభివృద్ధికి క్షేత్రస్థాయి నుండి చర్యలు తీసుకొని ఉంటే రాష్ట్రంలో ప్రస్తుతం పార్టీ పరిస్థితి మరోలా ఉండేదని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావిత అంశాలు వేరేగా ఉంటాయి. జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రధాన ప్రత్యర్థులుగా ఉండడంతో, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు ఇతర విభజన హామీల అంశంలో మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందనే భావనతో ఉన్న ప్రజలు కాంగ్రెస్‌వైపు కొంత మొగ్గు చూపే అవకాశాలున్నాయని పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయి అధ్యయనంలో తేలింది. అయితే దీనిని కాంగ్రెస్ ఎంతమేరకు అందిపుచ్చుకుంటుందనేది ప్రశ్నార్థకమే.కాంగ్రెస్ అధిష్టానం షర్మిలకు రాష్ట్రంలో పూర్తి బాధ్యతలు అప్పగించినా వంద రోజులలో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమె ఏదో అద్భుతం సృష్టిస్తారనుకోవడం అత్యాశే. వైఎస్ఆర్ కూతురిగా ప్రజలు ఆమెను ఆదరిస్తే వ్యక్తిగతంగా ఆమె గెలుపుతో పాటు పార్టీకి ఓట్ల శాతం పెరగవచ్చు. ఆమె 2024 ఎన్నికలే లక్ష్యంగా కాకుండా దీర్ఘకాలిక కృషి చేస్తే కనీసం 2029 ఎన్నికలకైనా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రధాన పోటీలో నిలిచే అవకాశాలుంటాయి. రాబోయే ఎన్నికలనే లక్ష్యంగా చేసుకొని పగ్గాలు చేపడితే మాత్రం తెలంగాణలో విఫలమైనట్టే షర్మిల మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో విఫల నాయకురాలిగా మిగిలిపోవాల్సి వస్తుంది. తెలంగాణలో తొమ్మిదిన్నరేండ్లు కేసీఆర్‌పై పోరాడి, 2018లో దాదాపు 18 ఓట్ల శాతం వెనకబడిన కాంగ్రెస్ 2023లో బీఆర్ఎస్‌ను మట్టికరిపించిన విధానాన్ని ఏపీ కాంగ్రెస్ స్ఫూర్తిగా తీసుకుంటే రాష్ట్ర పార్టీలో ఉత్సాహాన్ని నింపడం ఖాయం. కాంగ్రెస్ సానుభూతిపరులు కోరుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ పూర్వవైభవం రావాలంటే రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ పూర్తిగా పడిపోవాలి. ఎన్నికల సందర్భంగా వైఎస్ఆర్‌సీపీలో ఏర్పడే అసంతృప్తి నేతలను కాంగ్రెస్ చేరదీసి అనుకూలంగా మల్చుకోవాలి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధిష్టానం 'ఇండియా' కూటమి పేరుతో పలు పార్టీలతో జతకడుతోంది. తెలంగాణలో కూడా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పలువురిని కలుపుకొని విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కూడా ఈ ఉదంతాలను అనుసరిస్తూ రాష్ట్రంలోని భావసారూప్యత గల పార్టీలతో, ప్రజాసంఘాలతో జతకలిస్తే భవిష్యత్తులో టీడీపీకి ప్రత్యర్థిగా వైఎస్ఆర్‌సీపీ స్థానాన్ని కాంగ్రెస్ భర్తీ చేసే అవకాశాలుంటాయి.



# గెలిచే నేతలకే పిలుపులు

ఒంగోలు, డిసెంబర్ 23, :వైఎస్ జగన్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు అన్ని ఈక్వేషన్లు చూస్తున్నారు. సొంత సామాజికవర్గాన్ని సయితం పక్కన పెట్టి గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తున్నారు. వివిధ సంస్థల సర్వేల నివేదికలతో పాటు సామాజిక కోణాన్ని కూడా జగన్ నిశితంగా పరిశీలిస్తున్నారు. సామాజికవర్గాల వారీగా ఫ్యాన్ పార్టీ వైపు తిప్పుకునేందుకు ఈసారి గట్టి ప్రయత్నమే జగన్ చేస్తున్నారు. తలపండిన రాజకీయ నేతలకు సయితం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు మింగుడుపడటం లేదు. ఎవరినీ లెక్క చేయడం లేదు. ఒక్కటే దారి.. అదే గెలుపు బాట. అందుకోసం అయిన వారినయినా సరే పక్కన పెట్టేందుకు రెడీ అయిపోతున్నారు. తాజాగా వైశ్య సామాజికవర్గానికి చెందిన మద్దాలి గిరిని కూడా జగన్ పక్కన పెట్టేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ గత ఎన్నికల్లో టీడీపీ నుంచ పోటీ చేసి గెలిచి తర్వాత వైసీపీ మద్దతుదారుగా మద్దాలి గిరి నిలిచారు. అయినా ఈసారి టిక్కెట్ రాదని చెప్పకనే చెప్పేశారు. మద్దాలి గిరి ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి చిలకలూరిపేట ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి విడదల రజనీని వైసీపీ ఇన్‌ఛార్జిగా నియమించారు. దీంతో వైశ్య సామాజికవర్గానికి చెందిన గిరికి ఇక టిక్కెట్ లేనట్లే. ఆయనకు మరో నియోజకవర్గం కేటాయించే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. ఆయనకు మరో నామినేటెడ్ పదవి.. ఎమ్మెల్సీయో.. రాజ్యసభ పదవో ఇస్తానని చెప్పి ఒప్పించే వీలుందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారన్ని బట్టి తెలుస్తోంది. దీంతో వైశ్య సామాజికవర్గానికి ఎక్కడి నుంచి ఇవ్వాలన్న దానిపై సహజంగానే చర్చ జరుగుతుంది. విజయనగరం, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో వైశ్య సామాజికవర్గం నుంచి కోలగట్ల వీరభద్ర స్వామి, వెల్లంపల్లి శ్రీనివాస్ లు గెలిచారు. ఇద్దరిలో వెల్లంపల్లికి తొలి విడతలో మంత్రివర్గంలో స్థానం కల్పించారు. తర్వాత విస్తరణలో కోలగట్లకు డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టారు. అలా ఆ సామాజికవర్గాన్ని జగన్ దూరం చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు టీడీపీలో గెలిచి వైసీపీలో గెలిచిన మద్దాలి గిరి స్థానంలో మరొక వైశ్య సామాజికవర్గానికి చెందిన నేతకు టిక్కెట్ కేటాయించాల్సి ఉంటుంది. అది ఎక్కడ అన్న దానిపై క్లారిటీ దాదాపుగా వచ్చేసినట్లే నని తెలుస్తుంది. అయితే గుంటూరు జిల్లా నుంచి కాదు... పొరుగున ఉన్న ప్రకాశం జిల్లా నుంచి వైశ్య సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించే అవకాశముంది. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం టిక్కెట్ ను శిద్దా రాఘవరావుకు లేదా ఆయన కుమారుడు శిద్ధా సుధీర్ లలో ఒకరికి ఇస్తారని సమాచారం. ప్రకాశం జిల్లాలో బలమైన సామాజికవర్గంతో పాటు ఆర్థికంగా కూడా శిద్ధా కుటుంబం బలంగా ఉండటంతో ఆయనకే దర్శి టిక్కెట్ ఖాయమని చెబుతున్నారు. ప్రస్తుతం దర్శి నియోజకవర్గంలో మద్దిశెట్టి వేణుగోపాల్ గత ఎన్నికల్లో గెలిచి శాసనసభ్యుడిగా ఉన్నారు. అయితే అక్కడ మద్దిశెట్టికి, మాజీ శాసనసభ్యుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి మధ్య పొసగడం లేదు. ఇద్దరు నేతల మధ్య అంతర్గత వార్ నడుస్తుంది. దీనికి చెక్ పెట్టేందుకు శిద్ధా ప్యామిలీని జగన్ రంగంలోకి దించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఓటర్లు కూడా ఎక్కువగా ఉండటంతో గెలుపు సులువవుతుందని నమ్ముతున్నారు. ఎటూ అక్కడ జనసేన పోటీ చేస్తుందన్న అంచనాలు వినపడుతున్న నేపథ్యంలోనే శిద్ధాను ఎంపిక చేస్తున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న విశ్వసనీయ సమాచారం




# అభ్యర్ధుల ఎంపికపై ఆచితూచి అడుగులు

గుంటూరు, డిసెంబర్ 23, :భ్యర్థుల ఎంపిక విషయంలో పవన్ కళ్యాణ్ ఒక అంచనాకు వచ్చేసారా అంటే అవుననే అనిపిస్తుంది. టీడీపీతో పొత్తు పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం కోసం అనేక నిర్ణయాలు తీసుకొంటున్నారు పవన్.. పొత్తును విమర్శించే వారికి పార్టీలో చోటు లేదంటూనే.. వాళ్లు వైసీపీతో టచ్‌లో ఉన్నట్టు భావిస్తానని పవన్ పేర్కొంటున్నారు. అవసరమైతే కఠినమైన నిర్ణయాలు తీసుకోవటంలో కూడా వెనకడుగువేయనని స్వీట్ వార్నింగ్ సైతం ఇచ్చారు. ఏపీలో పొత్తుల విషయంలో సొంత పార్టీలో నెలకొన్న వివాదాలు, విభేదాలు, విమర్శలకు చెక్ పెట్టాలని భావిస్తున్న సేనాని ఇటీవల నియోకవర్గ స్థాయి జనసేన పార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు సైతం చేశారు.భేటీ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్టీ పరిస్థితి, సామాజిక రాజకీయ పరిణామాల దృష్ట్యా అన్ని అంశాలను అడిగి తెలుసుకున్న పవన్ తన వైఖరిని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పేశారు. ముఖ్యంగా పొత్తు విషయంలో పార్టీలోని కొందరు నేతలు చేస్తున్న విమర్శలను సమన్వయ కమిటీ సమావేశం సందర్భంగా జరిగిన పరిణామాలను ఆధారంగా చేసుకుని ఆయా నియోకవర్గాల్లోని నేతలకు కొన్ని సూచనలు చేశారు. మొదట టీడీపీతో పొత్తు అధికారం కోసమే కాదని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో తీసుకున్న నిర్ణయం అని పార్టీ ముఖ్య నేతలకు వివరించారు. జనసేన పార్టీలో నేతల మధ్య నడుస్తున్న పొత్తు వివాదంపై దృష్టి సారించిన పవన్ కళ్యాణ్.. టీడీపీతో కలిసే వెళ్తామని తాడో పేడో వైసీపీతో తెల్చుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీని గద్దె దించేందుకు టీడీపీతో కలిసి అడుగులు వేస్తున్నామని.. తన నిర్ణయాన్ని వ్యతిరేకించే ఎవ్వరూ అయినా ఉపేక్షించేది లేదంటూ గట్టి వార్నింగ్ కూడా ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో పొత్తు విషయం క్లారిటీ ఉండి కలిసిమెలసి వెళ్ళే వాళ్లకే టికెట్లు ఇస్తామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత ఎన్నికల ఫలితాలు పరిణామాల ఆధారంగా ఇకపై తన నిర్ణయాన్ని పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉంటుందని, గెలుపు ఓటముల ఆలోచించకుండా టికెట్లను ఇచ్చి పార్టీని పణంగా పెట్టడం మంచిది కాదని పవన్ కళ్యాణ్ సూచించినట్లు సమాచారం..సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ తరపున బరిలో నిలిచే అభ్యర్థుల విషయంలో 2019 నాటి పరిస్థితులు పునరావృతం కావని పవన్ కల్యాణ్ నేతలకు తేల్చి చెప్పారు. 2019 ఎన్నికల మాదిరిగా ఇచ్చినట్లు టికెట్లను కేటాయించనని చెప్తూనే గత ఎన్నికల్లో ఉదారతతో కొంతమందికి పార్టీ టిక్కెట్లు ఇచ్చి నష్ట పోయామని నేతలకు వివరించారు. పార్టీ తరపున పోటీ చేయాలని భావిస్తున్న నేతలు ఎవ్వరూ అయినా ఒక్కొక్క అభ్యర్థి వ్యక్తిగతంగా 10 నుంచి 15 వేల ఓట్లు తెచ్చుకోవాలన్నారు. అలాంటి నేతలకు మాత్రమే టికెట్స్ ఇస్తామని అలాగే తెలుగుదేశం పార్టీతో సయోధ్యతో ప్రయాణం చేసేవారికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. గత ఎన్నికల్లో బరిలో నిలిచి డిపాజిట్లు కూడా కొందరు నేతలు తెచ్చుకోలేదని మరోసారి అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ నేతలకు స్పష్టం చేశారు. ఏపీలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీని ఎదుర్కొవాలంటే ఇప్పుడున్న బలం సరిపోదని అందుకే టీడీపీతో పొత్తు పెట్టుకున్నామని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఇప్పటికే చంద్రబాబుతో జరిగిన భేటీలో పలు అంశాలపై ఒక అంచనాకు వచ్చామని, కానీ పొత్తుల విషయంలో ఎవ్వరూ నోరు జారొద్దంటూ పార్టీలోని నేతలకు సూచించారు.



## వై.ఎన్ లో వ్యవస్థాపకత, అభివృద్ధిపై వర్క్ షాప్



నరసాపురం, డిసెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : వ్యవస్థాపకత అబివృద్ధి అనే అంశంపై వర్క్ షాప్ స్థానిక వై.యన్ కళాశాలలోని పి.జి సెమినార్ హాలులో శనివారం నవకల్పనలు, వ్యవస్థాపకత అబివృద్ధి సెంటర్, ఎలక్ట్రానిక్స్ డిపార్టుమెంటు మరియు మైషో4అల్ సంస్థలు సంయుక్తంగా వ్యవస్థాపకత అబివృద్ధి అంశంపై వర్కుషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారీ జోహిన్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ స్టార్టు-అప్ ఫౌండర్ డాక్టర్ జాన్ విలియం కారీ మేడిది ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. డాక్టర్ జాన్ విలియం తను చేసిన రెండు నవకల్పనలకు గాను భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు సందర్భంగా మేనేజ్ అగ్రి స్టార్ట్ అప్ అవార్డు-2023 ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్ట్ అప్స్ ప్రారంభానికి ముఖ్యకారణం మనం ఎదుర్కొంటున్న సమస్యలు లేదా మన అవసరాల నుండే ఒక ఆలోచన ఉద్భవించి దానిని ఆచరణలోకి తీసుకొని రావడం ద్వారానే స్టార్ట్-అప్స్ వస్తాయని అన్నారు. మన వ్యక్తిగత సమస్యలు లేదా సమజంలోని అవసరాలను గుర్తించి వాటిని తీర్చుకొనే వస్తు ఉత్పత్తి ద్వారానే బిజినెస్ చేయ గలమని అందుకు స్టార్ట్ అప్స్ అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైషో4అల్ సంస్థ సిఈఓ ఎం. సునీల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కనకారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, ఎం.బి.ఎ విభాగ అధిపతి డాక్టర్ ఆర్. పార్ధసారధి, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మాణిక్యరావు, ఇంటి ప్రభాకర్, ఎలక్ట్రానిక్స్ లెక్చరర్, కె . వినయ్ ఫణీంద్ర, ఎస్.ఎల్.ఎన్. దుర్గాదేవి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బీజేపీ ఫ్యూచర్ ఏంటీ..?

విజయవాడ, డిసెంబర్ 23,: ఏపీలో పొలిటికల్ గేమ్కు ప్లేయర్లు రెడీ అయిపోయారు. ఇటు అధికార వైసీపీ మళ్లీ ఒంటరిగా బరిలో దిగుతుండగా.. టీడీపీ-జనసేన పొత్తుతో కదనరంగానికి సిద్ధమవుతున్నాయి. మరిప్పుడు బీజేపీ ఏం చేయబోతుందనేదే ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తమతో కలుస్తుందన్న లోకేశ్-పవన్ సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో ఏపీలో కమలనాథుల అడుగు ఎటువైపు వెళ్లబోతోంది?మరో మూడు నెలల్లో ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి. వైసీపీతో ఢీకొట్టడానికి టీడీపీ-జనసేన రెడీ అవుతున్నాయి. మళ్లీ పవర్ మాదే అని సీఎం జగన్ అంటుంటే.. పవర్ స్టార్ పొత్తుతో అధికారంలోకి వచ్చేది మేమే అని చంద్రబాబు చెబుతున్నారు. ఇప్పటికే వైసీపీలో అభ్యర్థుల ఎంపిక, మార్పు, కొందరు సిట్టింగ్లకు సీట్ల నిరాకరణ ప్రక్రియ ప్రారంభమైపోయింది. ఇటు టీడీపీ-జనసేన.. ఉమ్మడి కమిటీల నుంచి మ్యానిఫెస్టోపై కార్యాచరణ మొదలుపెట్టేశాయి. పోటీ చేసే సీట్లపై కూడా రెండు పార్టీలు దృష్టి పెట్టాయి. అయితే ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో ఏం చేయబోతోంది? టీడీపీ-జనసేనతో కలిసి వెళ్లబోతోందా? లేక తటస్థంగా ఉండబోతోందా?బీజేపీ తమతో కలిసి వస్తుందన్న అంచనాలో ఉన్నారు జనసేనాని పవన్ కళ్యాణ్. పొత్తుపై అమిత్ షా ఆశీస్సులు కోరానని తాజాగా వ్యాఖ్యానించారు కూడా. ఇటు టీడీపీ నేత నారా లోకేష్ కూడా బీజేపీ రాకను స్వాగతి స్తామంటూ సంకేతాలిచ్చేశారు. అయితే బీజేపీ స్పందన ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ఇప్పటికే జనసేనతో బీజేపీ పొత్తులో ఉంది. పవన్ టీడీపీతో చేతులు కలిపారు కాబట్టి జనసేనతో వెళ్లాలా లేక తటస్థంగా ఉండిపోవాలా అన్న ఆలోచనలో బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది. టీడీపీ-జనసేనతో బీజేపీ చేతులు కలిపితే ఓకే.. లేకపోతే జగన్కు దూరంగా తటస్థంగా ఉండిపోవాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీ కూడా సేమ్ టు సేమ్ ఇదే ఆలోచనలో ఉంది. మొత్తంగా కమలనాథులు ఏ రూపంలోనూ వైసీపీకి సహకారం అందించకుండా ఉంటే చాలనేది వారి ఆలోచన. అలా అయితే పోల్ మేనేజ్మెంట్లోనూ తమకు కలిసోస్తుందనే అనే ద్విముఖ వ్యూహంతో ఉన్నాయి రెండు పార్టీలు.టీడీపీ, జనసేన పొత్తు ఆలోచనలు ఇలా ఉంటే.. బీజేపీ మాత్రం తమకు కలిగే ప్రయోజనం మీదే ఎక్కువగా దృష్టి పెట్టే అవకాశం ఉంది. టీడీపీ-జనసేనతో పొత్తు పెట్టుకుంటే మంచిదా.. తటస్థంగా ఉంటే మంచిదా అనే లెక్కలు వేసుకుంటోందని కొందరంటున్నారు. రెండు పొట్టేళ్లు తలపడుతున్నప్పుడు మధ్యలో మనం వెళ్లి దెబ్బతినే కంటే.. గెలిచిన పొట్టేలుతో అప్పటి పరిస్థితులను బట్టి చెట్టాపట్టాలేసుకొని ప్రయోజనాలు నెరవేర్చుకునే ఆలోచన చేస్తోందంటున్నారు. బీజేపీకి ఏపీలో అసెంబ్లీ ఫలితాలు, సమీకరణాలతో పని లేదు. వారికి కావాల్సింది పక్కాగా ఎంపీ సీట్లు. ఒకటి వాళ్లు గెలుచుకునేవి. ఏపీలో ఒంటరిగా బీజేపీకి అలాంటి పరిస్థితి లేదు. ఇక రెండోది.. వైసీపీతోపాటు టీడీపీ-జనసేన కూటమి గెలుచుకునేవి. వీరిలో ఎవరికి ఎక్కువ సీట్లు వస్తాయో వాళ్ల సపోర్టును అప్పటి పరిస్థితిని బట్టి వాడుకోవడమనే వ్యూహ రచన కూడా బిజెపి చేయొచ్చని కొందరు విశ్లేషకులంటున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ, టీడీపీల్లో ఒకరు ఎర, మరొకరు సొర కానున్నారని కొందరు బీజేపీ నేతలంటున్నారు. అయితే ఎవరు ఎర అవుతారో ఎవరు సొరగా మిగులుతారో.. వేచి చూసే వ్యూహాత్మక వైఖరిని తమ పార్టీ అనుసరిస్తోందని చెబుతున్నారు కొందరు నేతలు. బీజేపీలో మరో వర్గం మాత్రం వేరే ఆలోచన చేస్తుందంటున్నారు. ఏపీలో గత ఎన్నికల్లో బిజెపికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. ఎలాగూ ఒంటరిగా పోటీ చేసి సీట్లు సాధించే పరిస్థితి లేదు. ఈ క్రమంలో టీడీపీ-జనసేనతో పొత్తు పెట్టుకొని మూడు నాలుగు ఎంపీ సీట్లు, 10 లోపు అసెంబ్లీ సీట్లు సాధించుకొని రాష్ట్రంలో రాజకీయంగా గుర్తింపు కోల్పోకుండా ఉండొచ్చన్నది ఆలోచన అని చెబుతున్నారు. కొందరు నేతలు కూడా పార్టీ హైకమాండ్ ముందు ఇదే ప్రతిపాదన పెట్టారట. మరోవైపు పొత్తు పెట్టుకుంటే బిజెపికి కొన్ని సీట్లు ఇచ్చేందుకు టీడీపీ-జనసేన కూటమి కూడా సిద్ధంగానే ఉంది.దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రమైన కర్ణాటకను కూడా కోల్పోయింది బిజెపి. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ బలంగా ఉన్నాయి. ఇక తమిళనాడులో కాంగ్రెస్ దోస్త్ డీఎంకే పవర్లో ఉంది. తెలంగాణలో ఈ మధ్యనే కాంగ్రెస్ పవర్లోకి వచ్చింది. అందుకే దక్షిణాదిలో ఎంపీ సీట్లు గెలుచుకోవడంతో పాటు.. మిత్రులను తయారు చేసుకోవడంలోనూ బీజేపీ నేతలు ఆచితూచి అడుగులు వేసే అవకాశముంది. అందుకే లోక్సభతో పాటు ఎన్నికలు జరిగే ఏపీ విషయంలో ఫైనల్గా తమకు జరిగే విస్తృత ప్రయోజనాల ప్రాతిపదికగానే కమలనాథుల వ్యూహం ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.

## విజయవాడ నగరంలో బెంగళూరు ప్యాలెస్ ఎగ్జిబిషన్ సందడి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో బబ్బూరి గ్రౌండ్స్ నందు మణికంఠ ట్రేడ్ ఫెయిర్ వారి ఆధ్వర్యంలో 250 అడుగుల భారీ సెట్టింగ్ లతో ఏర్పాటు చేసిన బెంగళూరు ప్యాలెస్, చంద్రయాన్ 3 నమూనా ఎగ్జిబిషన్ ను పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తదనంతరం ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన సెట్టింగ్లను పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.తధనంతరం నిర్వాహకులు కృష్ణ,అయ్యప్ప మాట్లాడుతూ బెంగళూరు ప్యాలెస్, చంద్రయాన్ 3 నమూనా ఎగ్జిబిషన్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. క్రిస్మస్ సంక్రాంతి పండుగలను పరిష్కరించుకొని నగరవాసుల కోసం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని ఎగ్జిబిషన్లోని సెట్టింగులు చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతగానో ఆకట్టుకోవడంతోపాటు ఆశ్చర్య చెకితులను చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ట్రబుల్ షూటర్ గా మిథున్ రెడ్డి



విజయవాడ, డిసెంబర్ 23, :సీపీలో మార్పు ఎఫెక్ట్ ఎన్నికల్లో ఎలా ప్రభావం చూపుతుందో గాని.. ప్రస్తుతం పార్టీలో ఎంపీ మిథున్‌రెడ్డి పాత్రను కీలకంగా మార్చేసింది. తనకు అప్పగించిన రెండు జిల్లాలు.. తన తండ్రి, మంత్రి పెద్దిరెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న రెండు జిల్లాల బాధ్యతలను చూస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి.. ఇప్పుడు ఎమ్మెల్యేల మార్పుచేర్పుల వ్యవహారంలోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వైసీపీలో ఎవరినోట విన్నా మిథున్‌రెడ్డి పేరే వినిపిస్తోంది. అధికార వైసీపీలో ఇప్పుడు ఎక్కడ విన్నా.. ఎవరి నోట విన్నా.. ఎంపీ మిథున్‌రెడ్డి కోసవే చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యేల మార్పు నిర్ణయాన్ని సీఎం జగన్ కంటే ముందుగా.. ఎంపీ మిథున్‌రెడ్డే తెలియజేస్తుండటం.. అసంతృప్తులు, అసమ్మతులు పెద్దవి కాకుండా చూసుకోవడం ఎంపీ మిథున్‌రెడ్డి పనిగా మారడంతో పార్టీలో క్రియాశీలకంగా మారారు. ప్రస్తుతం రాజంపేట ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్‌రెడ్డి తొలి నుంచి సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడనే పేరు ఉంది. పైగా చిత్తూరు జిల్లాలో ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి భారీ అనుచరగణం ఉంది. ఆయన తండ్రి పెద్దిరెడ్డి మంత్రిగా ఉండగా, బాబాయ్ ద్వారకానాథరెడ్డి ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. దీంతో సీమలో మిథున్‌రెడ్డి అత్యంత కీలక నేతగా గుర్తింపు పొందారు.ఇక ప్రస్తుతం పార్టీలో నెంబర్ 2గా చెప్పుకునే ఎంపీ విజయసాయిరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల వంటివారు ఎందరో ఉన్నా.. వారెవరికీ అప్పగించని బాధ్యతలను ఎంపీ మిథున్‌రెడ్డికి అప్పగించారు సీఎం జగన్. సిట్టింగుల్లో మార్చాలనుకుంటున్న ఎమ్మెల్యేలను నచ్చజెప్పి.. వారు పార్టీ లైన్ దాటకుండా చూసే బాధ్యతను మిథున్‌రెడ్డికే అప్పగించారు సీఎం జగన్.. ఏ ఎమ్మెల్యేను ఎందుకు తప్పించాల్సి వస్తుందో.. ఎన్నికల తర్వాత వారికి ఎలాంటి ప్రాధాన్యం కల్పించనున్నారనే విషయాలను మిథున్‌రెడ్డే వారికి చేరవేస్తున్నారు. మెజార్టీ నేతలను సీఎం వద్దకు వెళ్లకుండానే తన చాతుర్యంతో సమస్య జటిలం కాకుండా సెట్ చేస్తున్నారు మిథున్‌రెడ్డి. గోదావరి జిల్లాల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న మిథున్‌రెడ్డి, తన తండ్రి పెద్దిరెడ్డి సమన్వయకర్తగా ఉన్న ఉమ్మడి చిత్తూరు, అనంతపురం వ్యవహారాలను చక్కదిద్దుతున్నారు. ఈ నాలుగు జిల్లాల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు ఉండటం.. గోదావరి తీర్పు.. అధికారానికి దగ్గర చేస్తుందనే సెంటిమెంట్ వల్ల మిథున్‌రెడ్డిపై భారం మోపారు సీఎం. ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తుండటం వల్ల ఇప్పుడు ఎమ్మెల్యేల మార్పు ఎపిసోడ్‌లోనూ మిథున్‌రెడ్డి సేవలనే వినియోగిస్తున్నారు సీఎం జగన్.ఇప్పటివరకు మార్పు ప్రకటించిన అసెంబ్లీ స్థానాల్లో ఎక్కడా అసంతృప్తి కనిపించకపోవడానికి.. తెరవెనుక మిథున్‌రెడ్డి నడిపిన మంత్రాంగమే కారణమనే ప్రచారం ఉంది. మార్చుదామనునకున్న స్థానాల్లో ద్వితీయ శ్రేణి నేతలతో మాట్లాడుతూ.. ధిక్కారం వినిపించే వారిని ఒంటరిని చేసే ప్లాన్ పక్కాగా అమలు చేయడం వల్ల ఇప్పటివరకు జగన్ మార్క్ మార్పు సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోందంటున్నారు.


## ధర్మవరంలో ట్రైయాంగిల్ ఫైట్

అనంతపురం, డిసెంబర్ 23, :ఒకరు మూడు దశాబ్దాల రాజకీయ నేపథ్యమున్న బలమైన కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు. అదృష్టం కలిసొస్తే పరీక్షించుకోవాలనుకుంటున్న లీడర్ మరొకరు. అంగ బలం, అర్థ బలం రెండూ దండిగా ఉన్న బలమైన నాయకుడు ఇంకొకరు. ఇలా ముగ్గురూ ఒకే నియోజకవర్గంలో పోటీకి సిద్ధపడుతున్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉంటే.. ఆయనపై పోటీ చేసే అభ్యర్థి విషయంలో ప్రతిపక్షం నుంచి ఇంకా ఒక క్లారిటీ రావడంలేదు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై పోటీ చేసేందుకు ప్రతిపక్షం నుంచి అభ్యర్థుల కొరత లేదు గానీ గట్టి పోటీ ఉంది.తెలుగుదేశం పార్టీ నుంచి పరిటాల శ్రీరామ్ ధర్మవరం రేసులో ఉన్నారు. అయితే పొత్తులో భాగంగా తనకు టికెట్ కేటాయించాలని ధర్మవరం జనసేన ఇన్‌చార్జ్ చిలుకం మధుసూదన్ రెడ్డి కూడా గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇక బీజేపీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పోటీచేసి తీరతానంటున్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీలోకి వస్తారని కొన్నాళ్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. కానీ సూరి మాత్రం ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో గోనుగుంట్ల సూర్యనారాయణ బీజేపీ నుంచే బరిలో ఉంటారా? ఒకవేళ టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఏర్పడితే ఈ ముగ్గురిలో ఎవరు ధర్మవరం బరిలో ఉంటారన్న ప్రశ్న తలెత్తుతోంది.పరిటాల రవీంద్ర వారసుడిగా పరిటాల శ్రీరామ్ ఈసారి ధర్మవరంలో గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలని ఆశపడుతున్నారు. అయితే శ్రీరామ్ ఆశలకు రెండు రకాలుగా ప్రమాదం పొంచి ఉంది. మూడుపార్టీల మధ్య పొత్తు కుదిరి జనసేన టికెట్ ఆశిస్తే పరిటాల శ్రీరామ్ పరిస్థితి ఏంటి? మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల టీడీపీలోకి తిరిగొచ్చి టికెట్ రేసులో నిలిస్తే, అప్పుడేం చేయాలని ఆలోచనలో పడ్డారట పరిటాల శ్రీరామ్. అటు జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి కూడా ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్నారు. సొంతబలం కన్నా టీడీపీతో పొత్తునే ఆయన ఎక్కువగా నమ్ముకున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్లకు రెండు వైపులా ఆఫర్స్ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడు పార్టీల మధ్య పొత్తుంటే బీజేపీ తరపున ధర్మవరంలో గోనుగుంట్ల పోటీచేసే అవకాశం ఉంది. టీడీపీ అధినేత మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తే మాజీ ఎమ్మెల్యేగా ధర్మవరం టికెట్ ఆశించే ఛాన్స్ కూడా ఉంది.మొత్తానికి అధికారపార్టీలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని మార్పులున్నా, సిట్టింగ్ సీట్లో స్ట్రాంగ్‌గా ఉన్నారు కేతిరెడ్డి. ధర్మవరం నుంచి మరోసారి పోటీకి ఆయన సిద్ధమవుతున్నారు. కానీ ఆయన ప్రధాన ప్రత్యర్థి ఎవరన్నదే ఇంకా క్లారిటీ రాకపోవటంతో.. వన్ వర్సెస్ త్రీగా అన్నట్లున్నాయ్ రాజకీయ సమీకరణాలు. ఇటువైపు నేనొక్కడినే.. అటువైపు ఆ ముగ్గురిలో ఎవరు బరిలో తేలితే.. ఆ ఒక్కడితో నేను తేల్చుకుంటా అంటున్నారు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.

# సంక్షేమ పథకాలు వర్కౌట్ అవుతాయా...?


నెల్లూరు, డిసెంబర్ 23, :ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా పెద్దగా సమయం లేదు. తొంభయి రోజులు మాత్రమే సమయం ఉంది. ఎవరికి వారే ఇప్పుడే గెలుపు తమదేనన్న ధీమాలో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతతో గెలుస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు, సంక్షేమ పథకాలతో నెగ్గడం గ్యారంటీ అని అధికార పార్టీ నేత జగన్ ధీమాగా ఉన్నారు. ఇద్దరికీ ఈ ఎన్నికలు కీలకమే. ఎందుకంటే.. ఏపీలో రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు జనం చూశారు. కేవలం పదేళ్ల వ్యవధిలోనే రెండు దఫాలు రెండు పార్టీలు అధికారంలోకి వచ్చాయి. అందుకే గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వ పనితీరును ప్రజలు అంత తేలిగ్గా మరచిపోరు. ఇద్దరి పాలనను బేరీజు వేసుకుని మరీ ఓటు వేస్తారు. అయితే ఈసారి సంక్షేమ పథకాలు ఎంత వరకూ పనిచేస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. జగన్ అయితే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంక్షేమ పథకాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తూ వస్తున్నారు. ఎన్ని కష్టాలున్నప్పటికీ సంక్షేమ పథకాలను ఆపలేదన్న పేరును మాత్రం జగన్ తెచ్చుకున్నారు. దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల నిధులను నేరుగా లబ్దిదారులకు అందించారు. దాదాపు మూడున్నర లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందినట్లు వైసీపీ సగర్వంగా ప్రకటించుకుంటుంది. ఆ ఓట్లన్నీ తమ ఖాతాలోనే వేసుకుంటుంది. ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన వారెవ్వరూ పక్క చూపులు చూడరన్న అభిప్రాయంలో జగన్ అండ్ కో ఉంది. ఇదే సిగ్నల్స్ పక్క రాష్ట్రంలో... అదే సమయంలో చంద్రబాబు ధీమా వేరే విధంగా ఉంది. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు పర్చినా అక్కడ వర్క్ అవుట్ కాలేదు. సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వమైనా ఇస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉండటమే కేసీఆర్ ఓటమికి ఒక కారణమయితే.. మార్పును కోరకోవడం మరో బలమైన రీజన్ గా చెప్పాలి. ఇప్పుడు ఏపీలో కూడా అదే పరిస్థితి ఉందని చంద్రబాబు నమ్ముతున్నారు. ముఖ్యంగా జనసేనతో పొత్తు తనకు కలసి వస్తుందన్న నమ్మకంతో చంద్రబాబు విశ్వాసంతో ఉన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, శాతాన్ని చూసుకుంటే తామే అధికారంలోకి వచ్చినట్లు ఆయన డిసైడ్ అయిపోతున్నారు. తాము తీసుకోబోమంటున్నారే జేపీ చెప్పినట్లు... అయితే ఇక్కడ ఒక చిన్న లాజిక్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మాజీ ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా మాజీ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ చెప్పినట్లుగా ఒక వీడియో కొంత పార్టీలను గందరగోళంలోకి నెట్టేస్తుంది. జగన్ ఈసారి ఓటమి పాలయితే చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేయరని, సంక్షేమ పథకాలు అమలు చేసినా జగన్ ను ప్రజలు ఆదరించలేదు కాబట్టి చంద్రబాబు కేవలం అభివృద్ధిపైనే ఫోకస్ పెడతారని ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. నిజంగా ఏ సందర్భంలో జేపీ ఈ వ్యాఖ్యలు చేశారన్నది తెలియకున్నా.. ఒకటి మాత్రం నిజం జగన్ ఓటమి పాలయితే.. నిజంగా జేపీ చెప్పినట్లు చంద్రబాబు వెల్ఫేర్ స్కీమ్స్ పైన కన్నా డెవలప్‌మెట్‌పైనే సైకిల్ పార్టీ ఛీఫ్ ఫోకస్ పెట్టే అవకాశముందన్నది వాస్తవం.

## 'గుంటూరు కారం' స్పెషల్ సాంగ్ లో ఆ యంగ్ బ్యూటీరు?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రి విక్రమ్ శ్రీ నివాస్ దంర్శకత్వంలో తె రకెక్కుతున్న లేటెస్ట్ ఫ్యామిలీ యాక్షన్ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ గుం టూరు కా రం. ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తుండగా యువ అందాల భామలు శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ రానున్న సంక్రాంతి కానుకగా జనవరి 12న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి రానుంది. విషయం ఏమిటంటే, ఈ మూవీలో ఒక స్పెషల్ మాస్ ఐటెం నెంబర్ ఉండగా, ఈ సాంగ్ లో పూజా హెగ్డే నటించే అవకాశం ఉందని ఇటీవల వార్తలు రాగా లేటెస్ట్ టాలీవుడ్ క్రేజీ బజ్ ప్రకారం డింపుల్ హయతి ఈ సాంగ్ లో సూపర్ స్టార్ తో డ్యాన్స్ చేయనున్నారని టాక్. గతంలో గద్దలకొండ గణేష్ మూవీలో డింపుల్ చేసిన స్పెషల్ నెంబర్ జర్ర జర్ర సాంగ్ కి మంచి రెస్పాన్స్ లభించడంతో గుంటూరు కారం టీమ్ ఆమెని తీసుకునేందుకు సిద్ధమైనట్లు టాక్. అయితే దీని పై మేకర్స్ నుండి అఫీషియల్ కన్ఫర్మేషన్ మాత్రం రావాల్సి ఉంది.

## "హను మాన్" రిలీజ్ జరగనుందా?




ఈ రానున్న టాలీవుడ్ బిగ్గెస్ట్ మూవీ ఫెస్టివల్ అయినటువంటి సంక్రాంతి బరిలో భారీ చిత్రాలు పోటీలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం "హను మాన్" కూడా ఒకటి. దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో యంగ్ హీరో తేజ సజ్జ నటించాడు. ఇక రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ కి కూడా క్రేజీ రెస్పాన్స్ రాగా ఈ సినిమా కోసం మరింత ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. కానీ ఈ సినిమా రిలీజ్ మాత్రం ఓ రోజు ముందుకు జరిగే సూచనలు ఉన్నాయని రూమర్స్ వినిపిస్తున్నాయి. గిల్డ్ లో జరిగిన మీటింగ్ లో ఈ ప్రస్తావన రాగా గుంటూరు కారం తో పోటీ కన్నా ఓ రోజు ముందే వస్తే ఎక్కువ స్క్రీన్స్ దక్కడమే కాకుండా వసూళ్లు కూడా బాగా వస్తాయని వినిపిస్తోంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

## రష్మిక కులాంతర వివాహంపై క్లారిటీ!




రణబీర్ కపూర్ -రష్మిక మందన్న నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఈ సంవత్సరం బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. విమర్శలు ఎన్ని ఎదురైనా అవన్నీ బాక్సాఫీస్ కలశంలో కాసులుగా మారాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఘాడమైన ఇంటెన్స్ సన్నివేశాలతో రక్తి కట్టించడమే ఈ విజయానికి కారణం. అయితే వీటిలో కొన్నిటి గురించి సందీప్ వంగా తాజాగా వివరణ ఇచ్చాడు. రణబీర్– రష్మిక జంట కులాంతర వివాహాన్ని తెరపై చూపించడానికి కారణాలను, రణ్ విజయ్ (రణబీర్)కి సోదరుడే అయిన శిక్కు కుటుంబీకుడు అబ్రార్ ముస్లిమ్ గా ఎందుకు మారాడు? అనే విషయాలను కూడా అతడు ప్రస్థావించాడు. రణబీర్– రష్మిక వారి కుటుంబం ముందు ఘాటైన లిప్ లాక్ వేయడంపైనా ప్రశ్నించగా.. అది యువజంట నిర్లక్ష్యమని అన్నాడు సందీప్. బ్యాక్‌గ్రౌండ్‌లో రాక్ సాంగ్ ప్లే అవుతుంటే... వారిలో ఒక నిర్లక్ష్యం ఉంది. వారు తమ ఆవేశాన్ని బయటపెడుతున్నట్లు మనకు అనిపిస్తుంది. అందులో కాస్త నిర్లక్ష్యం కూడా కనిపిస్తుంది" అన్నారాయన. బాబీ డియోల్ పాత్రను ముస్లింగా మార్చడంపైనా సందీప్ రెడ్డి వంగా వివరణ ఇచ్చారు. "ఇస్లాం క్రైస్తవ మతంలోకి చాలా మంది ప్రజలు మారడం మనం చూస్తున్నాం. ఎవరూ హిందూ మతంలోకి మారడం మనం చూడలేదు. కాబట్టి నేను దీన్ని ఉపయోగించాలని అనుకున్నాను. ఎందుకంటే మీరు ఇస్లాంలో ఒకరికి మించి ఎక్కువమంది భార్యలను పొందవచ్చు. విభిన్న ముఖాలతో ఫ్యామిలీలో ఒకరికి మించి దాయాది పాత్రలకు ఆస్కారం ఉంది. డ్రామా పెద్దదిగా ఉంటుంది. అది ఒక్కటే కారణం... ముస్లింను చెడుగా చూపించే ఉద్దేశ్యం లేదు.." అని సందీప్ వంగా అన్నారు. యానిమల్ భారీ తారాగణంతో హై స్టాండార్డ్స్ లో రూపొందింది. రణబీర్ కపూర్, రష్మిక మందన్న, బాబీ డియోల్, అనిల్ కపూర్, సలోని బాత్రా, ట్రిప్తీ డిమ్రీ, సురేష్ ఒబెరాయ్ , శక్తి కపూర్ తదితరులు నటించారు. యానిమల్ సక్సెస్ తో మరోసారి కబీర్ సింగ్ దర్శకుడు సందీప్ వంగా వనితనంపై ప్రశంసలు కురిసాయి. దాదాపు 850కోట్ల వసూళ్లతో యానిమల్ సంచలన విజయం సాధించడంతో అన్ని విమర్శలు వెనక్కి వెళ్లాయి.

## ఫోర్బ్స్ కవర్‌పై స్టైలిష్ చెర్రోపాసన


రామ్ చరణ్ – ఉపాసన దంపతులు అన్నివేళలా ఎందరికో స్ఫూర్తి. ఈ జంటకు 2023 అన్నివిధాలా కలిసొచ్చిన సంవత్సరం. బేబి క్లిన్ కారా జననంతో మెగా ఫ్యామిలీలో అంతా మారిపోయింది. సెలబ్రిటీ కపుల్ చరణ్– ఉపాసన సెలబ్రేషన్స్ కి అవధుల్లేవ్. చరణ్ ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో గేమ్ ఛేంజర్ లో నటిస్తున్నాడు. వరుస చిత్రాలకు ప్రణాళికల్ని రచిస్తున్నాడు. మరోవైపు భార్య, కుమార్తెతో కలిసి షికార్లు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఈ జోడీ లుక్ సెలెక్షన్ ఆఫ్ డ్రెస్ కోడ్ చర్చనీయాంశంగా మారింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పింక్ స్వెట్ షర్ట్ ధరించి, ఫార్మల్ ఫ్యాంటు తో ఎంతో స్టైలిష్ గా కనిపించాడు. అతడి చెంతనే ఉన్న ఉపాసన గులాబీ రెడ్ గౌనులో కనిపించింది. పవర్‌ఫుల్ కపుల్! అంటూ ఫోర్బ్స్ ఇండియా ఈ ఫీచర్ ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది. వరల్డ్స్ టాప్ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇటీవలి ఎడిషన్ కవర్ షూట్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ – ఉపాసన ప్రత్యేకం అని సదరు మ్యాగజైన్ వెల్లడించింది.




## విజయ్ రికార్డ్ బ్రేక్ చేయలేకపోయిన ప్రభాస్!



ఈ ఇయర్ సౌత్ నుంచి ఓపెనింగ్ డే అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలోనే 100 కోట్లు కలెక్ట్ చేసిన ఏకైక చిత్రం 'లియో'. కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తలపతి విజయ్ నటించిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద బ్లాక్ బాస్టర్ సక్సెస్ ని సొంతం చేసుకుంది. రీసెంట్ గానే ఓటీటీలోనూ భారీ రెస్పాన్స్ అందుకుంది. లియో మూవీ రిలీజ్ కు ముందే 100 కోట్ల అడ్వాన్స్ బుకింగ్స్ ని రాబట్టింది. దాంతో కోలీవుడ్లో గతంలో ఉన్న 50 కోట్ల ఓపెనింగ్ డే రికార్డును బ్రేక్ చేసి విడుదలైన మొదటి రోజు 145 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. తొలి రోజు షోలు ప్రారంభం కాకముందే ఈ మూవీ అడ్వాన్స్ బుకింగ్స్ లో 100 కోట్లు రాబట్టింది. ఇక ఇదే రికార్డును ప్రభాస్ 'సలార్' మూవీ బ్రేక్ చేస్తుందని అంతా భావించారు. కానీ అది జరగలేదు. సలార్ కి ఇతర భాషల నుంచి అనుకున్నంత అడ్వాన్స్ బుకింగ్స్ రాలేదు. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే ఈ సినిమాకి భారీ స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్ జరిగాయి. లియోతో పోల్చుకుంటే సలార్ కి హిందీ వెర్షన్ బుకింగ్స్ సమానంగా ఉన్నా దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లో లియో మూవీకి సలార్ కంటే భారీ స్థాయిలో బుకింగ్స్ జరిగాయి. దాంతో సలార్ అడ్వాన్స్ బుకింగ్స్ 85 కోట్ల దగ్గరే ఆగిపోయింది. ఫలితంగా 2023లో ఓపెనింగ్ డే 100 కోట్ల అడ్వాన్స్ బుకింగ్స్ ను అందుకున్న చిత్రంగా 'లియో' అరుదైన ఘనతను సాధించింది. నిజానికి మొదట అడ్వాన్స్ బుకింగ్స్ లో సలార్ జోరు చూసి కచ్చితంగా ఇది లియో రికార్డింగ్ బ్రేక్ చేస్తుందని అందరూ అనుకున్నారు. అయితే ఇతర దక్షిణాది భాషల్లో అనుకున్నంత స్థాయిలో బుకింగ్స్ జరగకపోవడం వల్లే సలార్ లియో రికార్డుని కాస్తలో మిస్ అయ్యాడు. ఇక నేడు వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన సలార్ మూవీకి ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. కన్నడ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ సినిమాని హొంబలే ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ సుమారు 250 కోట్ల బడ్జెట్ తో నిర్మించింది. శృతిహాసన్ హీరోయిన్గా నటించిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, బాబీ సింహా, ఈశ్వరి రావ్, శ్రియ రెడ్డి, టీనూ ఆనంద్, సప్తగిరి, బ్రహ్మాజీ, కమెడియన్.



## సంపుతున్న సయీూ

టాలీవుడ్ లో వరుస చిత్రాల్లో నటించింది సయీ మంజ్రేకర్. సల్మాన్ 'దబాంగ్ 3'లో నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగు హీరో అడివి శేష్ సరసన 'మేజర్' లాంటి పాన్ ఇండియా చిత్రంలో నటించింది. మేజర్ అన్ని భాషల్లో మంచి విజయం సాధించింది. ఆ తర్వాత సయీ ముఖర్జీ రామ్ సరసన బోయపాటి చిత్రం స్కంధలో నటించింది. కానీ ఈ చిత్రంతో ఆశించిన విజయం దక్కలేదు.. కానీ సయీ అందచందాలు నటనకు మంచి పేరొచ్చింది. మరోవైపు సోషల్ మీడియాలలో సయీ స్పీడ్ మీద ఉంది. నిరంతరం నటవారసురాళ్లతో పోటీపడుతూ రేస్ లో దూసుకెళుతోంది. సయీ తాజాగా డెనిమ్ ఫ్యాంట్, డెనిమ్ టాప్ లో దుమ్ము లేపిన ఒక వీడియో అంతర్జాలంలో వేడెక్కిస్తోంది. సయీ సింపుల్ గా స్మైలిస్తూ వీడియో షూట్ లో పాల్గొంది. ప్రస్తుతం ఈ అరుదైన విజువల్ యువతరంలో వైరల్ గా మారింది. సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు డిజిటల్ గా పాపులారిటీని పెంచుకునే ప్రయత్నంలో ఉంది ఈ బ్యూటీ. పంజాబీ సినిమాలో గురు రంధవా సరసన: పాపులర్ పంజాబీ గాయకుడు గురు రంధవా ఆలపించిన గ్రూవీ సాంగ్ లో సయి మంజ్రేకర్ కనిపించింది. 'కుచ్ ఖట్టా హో జాయ్' చిత్రంలోని 'బాట్లీ ఖోలో' పాటను నిర్మాతలు ఆవిష్కరించగా ఈ



పాటలో గురు రంధవాతో కలిసి సయీ అద్భుతమైన నృత్యం చేసింది. "బాటిల్ తెరిచి ఉంది.. సంగీతం ఆన్‌లో ఉంది. అని రంధవా వ్యాఖ్యానించారు. పాట విడుదలైన వెంటనే, అభిమానులు , ఫాలోవర్లు కామెంట్లతో విరుచుకుపడ్డారు. ఈ పాటలో నా జీవితం మొత్తం ఉంది! అంటూ ఒక అభిమాని చిల్ అయ్యాడు. బాట్లీ ఖోలో పాట బ్లింగ్‌తో నిండిన పెప్పీ నంబర్. దీనిని మీట్ బ్రోస్ కొరియోగ్రాఫ్ చేయగా గురు రంధవా పాడారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.